తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :247 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 20 శుక్రవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690



## అమిత్ షా వ్యాఖ్యలపై
# దేశవ్యాప్త ఉద్యమం
### కాంగ్రెస్ నేతలు ఖర్గే, రాహుల్ ప్రకటన

**న్యూఢిల్లీ,డిసెంబర్19తెలుగు వెలుగు :**

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవమానించారని, అందుకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పునరుద్ఘాటించారు.

వివరాలు 2లో



## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై
# సిట్ విచారణ
### అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి
### అసెంబ్లీలో సీఎం
### రేవంత్ రెడ్డి ప్రకటన





**హైదరాబాద్,డిసెంబర్19తెలుగు వెలుగు :**

ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు.

వివరాలు 2లో

## సహజీవనం
# తప్పుడు విధానం :
### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు.

వివరాలు 2లో



## కెటిఆర్ మెడకు
# ఈ -కార్ రేసింగ్
### 55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు
### ఎ1గా కెటిఆర్,
### ఎ2గా అర్వింద్ కుమార్ పేర్లు

**హైదరాబాద్,డిసెంబర్19తెలుగు వెలుగు :**

ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది.

వివరాలు 2లో



## వాడీవేడీగా
# అసెంబ్లీ సమావేశాలు
### ఆర్థికస్థితిపై చర్చ పట్ల విపక్షాల అసహనం
### సమాచారం లేకుండా చర్చ పెట్టారని ఆక్షేపణ
### విపక్షాల తీరుపై మండిపడ్డ
### మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,డిసెంబర్19తెలుగు వెలుగు :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు.

వివరాలు 2లో





## రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

పార్లమెంట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా

వివరాలు 2లో

## ఆరోపణలు నిరూపిస్తే
# రాజీనామాకు సిద్ధం :
### హరీశ్‌రావు

**హైదరాబాద్,డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

మెస్ ఛార్జీలు, రైతు బీమా, వ్యవసాయ యంత్ర పరికరాలకు డబ్బులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని భట్టి విక్రమార్కకు హరీశ్‌రావు సవాల్ విసిరారు. రాష్ట్ర రుణాలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఛాలెంజ్ వేస్తున్నా.. భట్టి విక్రమార్క

వివరాలు 2లో



## క్యాబినెట్ నుంచి అమిత్ షాను
# తొలగించాలి
### మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్

**హైదరాబాద్,డిసెంబర్19తెలుగు వెలుగు :**

కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు

వివరాలు 2లో



## అమెరికాలో బర్డ్ ఫ్లూ
# కలకలం..
### కాలిఫోర్నియాలో ఎమర్జెన్సీ విధింపు

**కాలిఫోర్నియా,డిసెంబర్ 19తెలుగు వెలుగు :**

అమెరికాలోని కాలిఫోర్నియాలో బర్డ్ ఫ్లూ (హెచ్5ఎన్1) కలకలం రేపుతోంది. 34 మంది ఈ వైరస్ బారిన పడడంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ విధిస్తూ గవర్నర్ గవిన్ న్యూసమ్ ఆదేశాలు జారీ చేశారు. వైరస్ వ్యాప్తిని అరికట్టే చర్యలు తీసుకుంటున్నట్టు గవర్నర్ తెలిపారు.

వివరాలు 2లో



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## అంబేద్కర్ కేంద్రంగా రాజకీయ దుమారం

గ్రవర్ణ పార్టీగా, రాజ్యంగం అంటే గౌరవం లేని పార్టీగా ముద్రపడిన భారతీయ జనతా పార్టీ రంగు ఎట్టకేలకు బయటపెట్టుకుంది. పార్లమెంట్ సాక్షిగా సాక్షాత్తు హోం మంత్రి అమిత్ షా ఆరెస్సెస్ ప్రతినిధిగా మారిపోయారు. అంటూ ప్రతిపక్షాలు మాటల తూటాలను సంధిస్తున్నాయి. అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో రెండు రోజుల చర్చకు మంగళవారం ఆయన బదులిచ్చారు. ఆ సందర్భంగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ అంబేద్కర్ ప్రస్తావన తెచ్చారు. 'అంబేద్కర్, అంబేద్కర్ అనడం వాళ్లకు ఇప్పుడో ఫ్యాషనైపోయింది. అన్నిసార్లు దైవనామ స్మరణ చేస్తే కనీసం ఏడు జన్మల దాకా స్వర్గమన్నా దక్కేది' అంటూ ఎద్దేవా చేశారు. అంబేద్కర్‌ను పదేపదే అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌ది. ఇప్పుడు అంబేద్కర్ పేరును ఓటుబ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారు. అంటూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. అయితే అమిత్ షా చేసిన 'అంబేద్కర్ – దైవ నామస్మరణ' పోలిక తీవ్ర విమర్శలకు దారితీసింది. బుధవారం జాతీయ రాజకీయాలు వాటిచుట్టే తిరిగాయి. దీనిని కాంగ్రెస్ అవకాశంగా మార్చుకుంది. రాజ్యాంగ నిర్మాతనే గాక దేశంలోని దళితులందరినీ అమిత్ షా తీవ్రంగా అవమానించారని కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ మండిపడ్డాయి. ఆయన తక్షణం బహిరంగంగానూ, పార్లమెంటులోనూ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఓ అడుగు ముందుకేసి, షా తక్షణం రాజీనామా చేయాల్సిందే. లేదంటే ప్రధాని మోదీయే ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల మోడీ ఏమాత్రం గౌరవమున్నా బుధవారం అర్ధరాత్రిలోపు ఈ పని చేయాలి అంటూ అల్టిమేటం జారీ చేశారు. అయితే, అందుకు భిన్నంగా ప్రధాని మోడీ తన ట్వీట్లలో హోం మంత్రిని వెనకేసుకొచ్చారు. ఎప్పటిలాగే కాంగ్రెస్ మీద మండిపడ్డారు. బీజేపీ అహంభావ ధోరణికి, అంబేద్కర్‌పై వారికున్న ద్వేషానికి అమిత్ షా వ్యాఖ్యలు అద్దం పట్టాయని ఖర్గే మండిపడ్డారు. అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి ఏమాత్రం గౌరవం ఇవ్వొద్దని మనుస్మృతి సిద్ధాంతాన్ని ఆచరించే బీజేపీ, ఆరెస్సెస్ నిర్ణయించుకున్నాయని ఆరోపించారు. మనుస్మృతికి చోటివ్వలేదంటూ రాజ్యాంగ ప్రతిని, అంబేద్కర్ దిష్టి బొమ్మలను తగలబెట్టిన చరిత్ర బీజేపీది అని ఆరోపించారు. ఉభయ సభలు వాయిదా పడ్డాక పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలన్నీ అమిత్ షా వ్యాఖ్యలపై ఆందోళనకు దిగాయి. నేతలంతా నల్లజెండాలు, ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు తృణమూల్, ఆప్, ఆర్జేడీ, ఎస్పీ, శివసేన (యూబీటీ), వామపక్షాల నేతలు పాల్గొన్నారు. అమిత్ షా ఇలాగే మాట్లాడితే దేశమంతటా అగ్గి రాజుకుంటుందని ఖర్గే హెచ్చరించారు. కాగా, అమిషా వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా నిరసనలకు దిగింది కాంగ్రెస్. అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లోని తమ పార్టీ ప్రధాన కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టింది. మరోవైపు, తన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు వక్రీకరించాయని అమిత్ షా వివరణ ఇచ్చారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ చేసి ఉంటే బీజేపీ నేతలు ఏ రేంజ్ లో రాజకీయ దుమారం లేపేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ రాహుల్ గాంధీ ఏ మాట్లాడినా అందులోంచి ఏదో ఒక మాటను పట్టుకుని నానా యాగీ చేసిన చరిత్ర బీజేపీ కి లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించిందే అనుకుందాం..ఇలాంటి రాజకీయాలు మొదలు పెట్టిందే బీజేపే అంటే కాదనగలమా? కనుక, ఏ రాజకీయ పార్టీ అయినా ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టే అవకాశం కోసమే చూస్తుంది. ఇప్పుడు విపక్షాలు అదే పని చేస్తున్నాయి. అంబేద్కర్ విషయంలో గతంలో నెహ్రూ హయాంలో ఏం జరిగిందో ఈ తరానికి తెలియకపోవచ్చు. కానీ ప్రజలకు ఇప్పుడు జరుగుతున్నది మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని బీజేపీ పెద్దలు గుర్తించాలి. ఏదేమైనా సున్నితమైన అంశంపై మాట్లాడే సందర్భంలో కేంద్రం హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోంది. సాధారణంగా విపక్షాల విమర్శలు, ఆరోపణలను ప్రధానీ, హోం మంత్రి ఏ మాత్రం పట్టించుకోరనే భావన ప్రజల్లో నెలకొని ఉంది. మణిపూర్ అల్లర్ల పైనే ప్రధాని చాలా కాలం వరకు స్పందించలేదు. మొక్కుడి స్టేట్ మెంట్ ఇచ్చి సరిపెట్టారు. అలాంటి మోడీ కూడా ఇప్పుడు స్పందించాల్సి వచ్చింది. ఇక అమిత్ షా ఏకంగా మీడియా ముందుకు వచ్చి స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. దీనిని బట్టి విషయం ఎంత సున్నితమైనదో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే విషయం రాజ్యాంగ రచయిత కు సంబంధించినది కాబట్టి. దేశంలోని వర్గాలు పూజ్యనీయులుగా చూడాల్సిన వ్యక్తి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఇదే ఎజెండా. అంబేద్కర్ ను అమిత్ షా అవమానించారని చెప్పి విమర్శలు చేయడం. దళిత నేతలతో ఉద్యమాలు చేయించడం. అయినా అమిత్ షా వంటి నేతకు అంబేద్కర్ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే రాజకీయం ఎలా ఉంటుందో తెలియదా.. తెలిసి కూడా మాట్లాడతారా?.

## కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్

మొదటిపేజి తరువాయి

ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది. ఫార్ములా–ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్స్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నె÷–లకెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఎసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా–ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే మున్ముందు ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్స్‌లో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

## సహజీవనం తప్పుడు విధానం :

మొదటిపేజీ తరువాయి

ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హాలని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు. సహజీవనం మంచిది కాదన్నారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌ను వ్యతిరేకిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టుకు చెందిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

## అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్త ఉద్యమం

మొదటిపేజీ తరువాయి

ఈ వ్యవహారంపై దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఖర్గే, రాహుల్ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.'అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశాం. అది జరగదని మాకు తెలుసు. అందుకే నిరసనలు చేపట్టాం. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు భాజపా ఇతర అంశాలను లేవనెత్తుతోంది. భాజపా ఎంపీలు మమ్మల్ని పార్లమెంటులోకి రానీయకుండా అడ్డుకున్నారు. నన్ను నెట్టారు. నేను బ్యాలెన్స్ తప్పి కింద పడ్డాను' అని ఖర్గే అన్నారు. భాజపా–ఆరెస్సెస్ ఆలోచన రాజ్యాంగానికి, అంబేద్కర్‌కు వ్యతిరేకమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు గాను అమిత్ షా క్షమాపణలు చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, అదానీ వ్యవహారంపైనా తమ డిమాండ్‌ను లేవనెత్తుతామన్నారు.

## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

మొదటిపేజీ తరువాయి

దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

## వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి

శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు. స్పీకర్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి సమాచార లోపానికి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు.'హరీశ్‌రావు, అక్బరుద్దీన్.. ఇద్దరూ సీనియర్ సభ్యులు. సమాచార లోపం జరిగిందని మేమే చెబుతున్నాం. అయినా క్షమాపణ చెప్పాలంటున్నారు. వారు ఏదైనా చెప్పాలనుకుంటే రిక్వెస్ట్ చేయాలి. అంతేకానీ హుకుం జారీ చేయొద్దు. తప్పు చేస్తే తప్పకుండా క్షమాపణ చెబుతాం. ఎంతో ముఖ్యమైన అంశంపై సభలో చర్చ కొనసాగుతుండగా.. చర్చను పక్కదారి పట్టించేందుకే ఇదంతా చేస్తున్నారు. సభ సజావుగా జరగాలని భారాస నేతలు భావించడం లేదు. ప్రభుత్వ పరంగా ఏదైనా పొరపాటు జరిగితే శాసనసభ వ్యవహారాల మంత్రిగా నేను బాధ్యత తీసుకుంటా.. జవాబుదారీగా ఉంటా. అంతేకానీ స్పీకర్ క్షమాపణ చేప్పాలంటే.. ఎలా సాధ్యం అవుతుందని శ్రీధర్‌బాబు అన్నారు.

## రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

మొదటిపేజీ తరువాయి

కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు. పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపులాట జరిగింది. రాహుల్ గాంధీ నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది. రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు.

## ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం :

మొదటిపేజీ తరువాయి

మాటల్లో నిజాయితీ ఎంత ఉందంటే.. నేతి బీరకాయలో నెయ్యి ఎంతనో భట్టి మాటల్లో నీతి అంత ఉంది. ఉట్టిఉట్టిగా మాట్లాడట్లేదు. రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మాట్‌లో ఇస్తాను. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. నేను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు నేను సిద్ధం. ఒక వేళ ఇచ్చి ఉంటే భట్టి విక్రమార్క రాజీనామా లేఖను సీదా గవర్నర్ గారికి ఇస్తారా..? అని స్పీకర్ ద్వారా హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరము రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేండ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేండ్లలో రూ. 7 లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేండ్లలోనే రూ. 7 లక్షల కోట్లు దాటిపోతోంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ. 2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ. 35 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడింది. కానీ కొన్ని పాత అప్పులను కూడా ఈ ప్రభుత్వం మా ఖాతాలో వేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అప్పులను మేం చేసినట్లు చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది రూ. 4.17 లక్షల కోట్ల అప్పు మాత్రమే. రూ. 4.17 లక్షల కోట్ల అప్పును రూ. 7 లక్షల కోట్ల అప్పు అని తప్పుడు ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాది కాలంలోనే రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేసింది. ఏడాదిలో రూ. 1.27 లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చే ఐదేండ్లలో ఎంత చేస్తారు..? భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ. 75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

మొదటిపేజీ తరువాయి

కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు. అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఏంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు.

## అమెరికాలో బర్డ్ ఫ్లూ కలకలం..

మొదటిపేజీ తరువాయి

దక్షిణ కాలిఫోర్నియాలోని ఓ డెయిరీ ఫాంలోని ఆవుల్లో ఈ వైరస్‌ను గుర్తించారు. వైరస్ ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సంక్రమించిన ఆధారాలు లభించలేదని గవర్నర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ వైరస్ బారినపడిన వారందరూ ఆ డెయిరీ ఫాంలో పనిచేసినవారు, అక్కడికి దగ్గర్లో ఉన్నవారేనని వివరించారు. ఈ వైరస్ వల్ల సాధారణ ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది.

# ఆత్మ విశ్వాసము, క్రమశిక్షణ తోనే లక్ష్య సాధన సులభం :

## అదే శ్రీ చైతన్య స్ఫూర్తి

**తెలుగు వెలుగు ప్రతినిధి**



శ్రీ చైతన్య ఇంటర్ విద్యార్థుల వ్యక్తిత్వ, విద్యా, వికాస కర్యక్రమములో శ్రీ జే.డి. లక్ష్మీ నారాయణ గారు మరియు శ్రీచైతన్య చైర్మన్ శ్రీధర్ గార్ల ప్రేరణా ప్రసంగము :శ్రీ చైతన్య ఇంటర్మీడియట్ విద్యార్థుల రెండురోజుల వ్యక్తిత్వ వికాస కార్యక్రములో భాగంగా రెండవ రోజు 4000 మంది విద్యార్థులతో జరిగిన కార్యక్రమము 19/12/2024 తారీకున శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ప్రాంగానములో వేడుకగా జరిగింది. విద్యా సంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారి అధ్యక్షతన ప్రారంభమైన ఈ రెండు రోజుల కార్యక్రమములో ప్రఖ్యాత వక్త, వ్యక్తిత్వ వికాస నిపుణులు, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ శ్రీ వి.వి. లక్ష్మీనారాయణ గారు (జే.డి. లక్ష్మీనారాయణ గారు), ముఖ్య అతిది గానూ, శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీమతి మల్లెంపాటి శ్రీవిద్య గారు, డి.జి.ఎం. శ్రీ చేతన్ మాధుర్, ఎగ్జిక్యూటివ్ డీన్ శ్రీ వర్మ గారు, మరియు ఎ.జి.ఎం. లు శ్రీ సి.హెచ్. బ్రహ్మంగారు, శ్రీ జి. గోపాలకృష్ణ గారు, శ్రీ జి. ప్రకాష్ గారు, జోనల్ ప్రిన్సిపాల్ శ్రీ ఎం. రత్నాకర్ రావు గారు, యస్.సి.ఐ.టి. ప్రిన్సిపాల్ శ్రీ వై.మురళి కృష్ణ గారు, డీన్ డాక్టర్ సుదర్శన్ గారు విశిష్ట అతిధులుగా మరియు కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.సభకు అధ్యక్షతను వహించిన శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారు మాట్లాడుతూ పోటీ పరీక్షలలో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించి విద్యార్థులలో మానసిక ఉత్సాహంతో పాటు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. చేసే ప్రతి పనిని ఆత్మవిశ్వాసంతో, ఇష్టంతో చేస్తే సాధారణ విద్యార్థులు సైతం అసాధారణ లక్ష్యాలను సాధించగలరని, దీనికి శ్రీ చైతన్య విద్యసంస్థలే ఒక ఉదాహారణ అని పలికారు. పట్టుదల, నమ్మకం, క్రమశిక్షణ నిరంతర సాధన ఉంటె ప్రతిభా పాటవాలు కలిగిన విద్యార్థుల కంటే, సాధారణ విద్యార్థులే ఎక్కువ విజయాలను సాధించగలరని అన్నారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి మల్లెంపాటి శ్రీవిద్య గారు మాట్లాడుతూ ఈ %ఖీవర్%-2024 ను నిర్వహించడం ద్వారా చదువుతో పాటు విద్యార్థులకు సామాజిక భాద్యతలను గుర్తు చేసేందుకు ప్రముఖ వక్త వ్యక్తిత్వ వికాస ఉపన్యాసకులు తమ వృత్తి పేరునె ఇంటి పేరుగా మారిపోయిన మాజీ జే.డి. శ్రీ లక్ష్మీ నారాయణ గారు తమ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడేందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.లనిన్న అనగా 18/12/2024 న బాలికల కోసం ప్రముఖ %వీశీఱఙ్‌శీతీ% శ్రీ రాం జలదుర్గం గారితోనూ నిర్వహించడం జరిగింది అని చెప్పారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ జే.డి. లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని, ప్రతి విద్యార్థిలో ఒక విశిష్టమైన సామర్థ్యం ఉంటుందని అది సందర్భానుసారంగా ప్రదర్శించినప్పుడు వారి తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మరియు దేశానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు. ఏకాగ్రత అనేది ఈ దశలో చాలా అవసరమని, ఏకాగ్రతను సరైన మార్గంలో ఉంచుకోవడం ద్వారా అసాధారణ ఫలితాలను సాధించవచ్చు అని తెలిపారు. రాబోయే పబ్లిక్ మరియు పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి అంటే ఏకాగ్రతకు భంగం కలిగించే సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. పరీక్షలను ఒక పండుగగా భావించినపుడు వాటిని ఉత్సాహంగా, ఒత్తిడి లేకుండా ఎదుర్కోగలరని, అత్యుత్తమ ఫలితాలు సాధించగలరని, అలా సాధించినపుడు వారి సంతకమే వారి ఆటోగ్రాఫ్ అవుతుందని అంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు.విద్యార్థులకు ఉండవలసిన లక్ష్యాలలో మొదటిది క్రమశిక్షణతో కూడిన దినచర్య, రెండవది సమాజంలో ప్రత్యేకంగా ఉండాలనే పట్టుదల ముఖ్యమని అన్నారు.ఐన్స్టిన్, స్వామీ వివేకానంద, శ్రీ అబ్దుల్ కలాం, శ్రీ మోక్షగుండం విస్వేశ్వరయ్య, మహేంద్రసింగ్ ధోని వంటి వారి జీవితాలను ఉదాహరణలుగా ఇచ్చిన ఉపన్యాసము, విద్యార్థుల ప్రశ్నలకు వారు ఇచ్చిన సమాధానాలు విద్యార్థులను ఎంతగానో ఉత్తేజపరిచాయి.తదనంతరం విద్యాసంస్థల యాజమాన్యం శ్రీ జే.డి. లక్ష్మీనారాయణ గారిని శాలువ మరియు జ్ఞాపికతొ సత్కరించారు. కరస్పాండెంట్ శ్రీ చైతన్య విద్యాసంస్థలు, తెలంగాణ

# కాంట్రాక్ట్ ఏ.ఎన్.ఎం లందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలి.!

**డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు 48 గంటల నిరసన**

**వంటావార్పు చేసి కార్యాలయం ముందే నిద్రపోయిన ఏఎన్ఎంలు**

**పరీక్ష లేకుండా రెగ్యులర్ గా నియమించాలి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి , తెలుగు వెలుగు ( డిసెంబర్ 19 )**



వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ.ఎ ఎన్.ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమంలో భాగంగా వంట వార్పు చేసి కార్యాలయం ముందు నిద్రపోవడం జరుగుతుంది,అందులో భాగంగా హనుమకొండ,వరంగల్ జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ తెలిపారు.గురువారం రోజున తెలంగాణ వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయం ముందు జరిగిన 48 గంటల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న యాద నాయక్, జె సుధాకర్ మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 24 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు,గత 24 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు,నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం తేది:02-09-2023న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని,ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని ఉన్న ఆ కమిటీ రిపోర్ట్ లేకుండ రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనుకాల ఉన్న అంతర్యామేమిటని అన్నారు,రాత పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్రవ్యాప్తంగాకాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు డిమాండ్ చేస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్రంలోని 33 జిల్లాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమాలు జయప్రదంగా జరుగుతున్నట్లు యాద నాయక్ తెలిపారు,ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రాత పరీక్షను వాయిదా వేయాలని లేనియెడల నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జె సుధాకర్, శ్రీనివాస్, సుజాత,సరోజ చంద్రకళ,ప్రభావతి, సాంబలక్ష్మి,మంజుల,పుష్పలత,విజయ కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అసెంబ్లీ ముందుకు 4 కీలక బిల్లులహైదరాబాద్:

**డిసెంబర్ 19 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం రోజు వాడి వేడిగా సాగాయి అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి అయినప్పటికీ ఈ సమావేశంలోనే శాసనసభ 3 ప్రభుత్వ బిల్లులకు ఆమోదముద్ర వేసింది,ఈరోజు ప్రారంభం కానున్న నేటి సభలో భూభారతి బిల్లు పై చర్చ కొనసాగించ నున్నారు. అదేవిధంగా ప్రభుత్వం తెలంగాణ మున్సిపాలిటీ సవరణ బిల్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బిల్ తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లులను కూడా ప్రవేశపట్టనున్నారు.ప్రశ్నోత్తరాల్లో భాగంగా ప్రభుత్వ అప్పులు, చెల్లింపులపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది.ఈ సంక్రాంతి నుంచి ప్రభుత్వం ప్రారంభించబోతున్న రైతు భరోసా పై కూడా సభలో చర్చ జరగనుంది.నేడు అసెంబ్లీ లో కీలక బిల్లులు ప్రవేశపెడుతున్న నేపథ్యంలో ఇవాళ గంట ముందే సీఎం రేవంత్ రెడ్డి, అసెంబ్లీకి చేరుకోనున్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కమిటీ హాలులో ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలతో సమా వేశం కానున్నారు. భూభారతి రైతు భరోసాపై సభలో చర్చ సందర్భంగా వారికి సీఎం దిశానిర్దేశం చేయనున్నారు...



# జిల్లా రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిగా లక్ష్మీకాంత్,రాఘవేంద్రరావు

**తెలుగు వెలుగు పెబ్బేరు**

తెలంగాణ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది,ఈ కమిటీలో వనపర్తి జిల్లాకు చెందిన పెబ్బేరు రెవెన్యూ అధికారులకు ఇద్దరికీ చోటు లభించింది.పెబ్బేరు రెవిన్యూ కార్యాలయంకు చెందిన ఉప తాసిల్దార్ లక్ష్మీకాంత్ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా, ఆర్ ఐ రాఘవేంద్రరావుకు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా న్యాయవాది కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కావలి గోవింద్,పొలిటికల్ జేఏసీ ప్రధాన కార్యదర్శి వెంకటన్న గౌడ్,పెబ్బేర్ రెవెన్యూ కార్యాలయంలో వారికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో ఉప అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్ రెడ్డి ఓరుగల్లు గడ్డమీద ఇచ్చిన వాగ్దానం ఏమైంది ?

**ఇంకా చాయ్ తాగలే సీఎం.. ? మీరు హామీ నెరవేర్చుతారని చూస్తున్నారు..**

**అధికారం లోకి వచ్చాక మాట మార్చోద్దు.. సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి, (తెలుగు వెలుగు) డిసెంబర్ 19**

సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు ఏకశిలా పార్కు వద్ద ధర్నా చేస్తున్న శిబిరానికి వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత తో కూడిన పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎస్ ఎస్ ఎ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి.ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియమకాలలో వెయిటేజ్ కల్పించాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి రీ-ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత కాలంలో వరంగల్లో సమ్మె చేసిన క్రమంలో పీసీసీ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి సమ్మెకు మద్దతు పలికి, మీ సమస్య నెరవేర్చడంలో నేను చాయ్ తాగేంత సమయము పట్టదని అన్నారని గుర్తుకు చేశారు. గత సంవత్సరం నుండి విద్యశాఖ మంత్రిని నియమించకుండా వారి వద్దనే ఆ శాఖను పెట్టుకొని ప్రభుత్వవిద్య వ్యవస్థను చిన్నభిన్నం చేస్తున్నారు. విద్యాశాఖ పై ఎలాంటి చిత్తశుద్ధి లేదు. స్వయంగా వారే వచ్చి వాగ్దానం చేసి మర్చిపోతే ఈ సీఎం వుండి ఎందుకు లేక ఎందుకు అని ప్రశ్నించారు. వెంటనే వీరి డిమాండ్లను నెరవేర్చాలని, లేనియెడల బిజెపి పెద్ద ఎత్తున ధర్నాలు, రాష్ట్రరోక్ లు చేస్తామని బీజేపీ తరుపున వీరికి సంఘీభావం తెలిపారు.




# ముఖ్యమంత్రిని కలిసిన తాండూర్ కాంగ్రెస్ నాయకులు

**తెలుగు వెలుగు అదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 19**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ఈ రోజు హైదరాబాదులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా తాండూర్ మండల అభివృద్ధికి సంబంధించిన పనుల గురించి విజ్ఞప్తి చేశారు అలాగే ఎన్నో సంవత్సరాలుగా సింగరేణి ప్రాంతమైన మాదారం టౌన్షిప్ అనే గ్రామానికి సింగరేణి క్వార్టర్స్ సంబంధించిన సమస్యను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి నామినేటెడ్ పోస్టు ఇప్పించాల్సిందిగా కోరడం జరిగింది. ముఖ్యమంత్రి కి తెలియజేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి , కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు న్యాయం చేకూరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షులు ఎండి ఈస , తాండూరు మండల మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ మరియు మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర హోంమంత్రి అమీషా రాజీనామా చేయాలి

**ఉన్నతమైన పదవిలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బాబా సాహెబ్ అంబేడ్కర్‌పై పార్లమెంట్ లో చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెబుతూ మంత్రి పదవికి రాజీనామా చేయాలి**

**సోషల్ మీడియా కన్వీనర్ కవిజార్ నిరసనలో పాల్గొని అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, ఎంబిసి చైర్మన్ జేరిపెట్టి జైపాల్**

**శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు ప్రతినిధి**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిండు సభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసనగా గురువారం చందానగర్ డివిజన్ పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుడు సోషల్ మీడియా కన్వీనర్ కవిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి జాతీయ రహదారిపై అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ జైపాల్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ లు మాట్లాడుతూ. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తక్షణమే ప్రధానమంత్రి మోడీ స్పందించి అమిత్ షా పై చర్యలు తీసుకొని క్షమాపణలు చెప్పించాల్సిందిగా కోరారు. అదేవిధంగా అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# రేవంత్ సర్కారుకు షాక్ ఇచ్చిన హైకోర్టు!

**ఇష్టారాజ్యంగా పోలీసులు మొబైల్ ఫోన్లు గుంజుకోవడానికి చెక్!**

**ప్రొసీజర్ ఫాలో కాకుండా**

**పోలీసులు ఎవరి మొబైల్ ఫోన్ తీసుకోవడానికి వీల్లేదని తీర్పు**

తెలుగు వెలుగు ప్రతినిధి

ఎవరైనా పోలీస్ అధికారులు వచ్చి మీ ఫోన్ ఇవ్వాలని బెదిరించినా, బలవంతపెట్టినా సరైన వారంట్ లేకుండా మీ ఫోన్ ఇవ్వమని చెప్పండి.గత కొంతకాలంగా బీఆర్ఎస్ నాయకుల మీద, కార్యకర్తల మీద ఇష్టారీతిన అక్రమ కేసులు పెడుతున్న రేవంత్ సర్కార్. కక్ష సాధింపు చర్యగా కేసులు పెడుతూ అక్రమ అరెస్టులకు కూడా పాల్పడుతోంది.అంతే కాదు అలా అరెస్టులకు తెగబడి అరెస్ట్ అయినవారి నుండి అక్రమంగా ఫోన్లు లాక్కుంటున్నారు. ఇది నిజానికి చట్టవిరుద్ధం.గత రెండు వారాల క్రితం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఒక అక్రమ కేసు బనాయించి అరెస్ట్ చేసినప్పుడు కూడా పోలీసులు అదే విధంగా వ్యవహరించారు. కౌశిక్ రెడ్డి ఫోన్‌ను ఆయన అనుమతి లేకుండా బలవంతంగా తీసుకున్నారు. దీనిపై హైకోర్టులో పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటీషన్‌లో హైకోర్టు చక్కని తీర్పు ఇచ్చింది. కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేసిన కేసులో ఆయన మొబైల్ ఫోన్‌కు ఏ సంబంధమూ లేకపోయినా దాన్ని లాక్కోవడం చెల్లదని. బీఎన్ఎస్-ఎస్ సెక్షన్ 105 కూడా పోలీసులు ఫాలో కాలేదని. కనుక మొబైల్ ఫోన్ వెంటనే తిరిగి ఆయనకు ఇవ్వాలని హైకోర్టు తీర్పు చెప్పింది.కోర్టు ఆదేశాలతో ఈరోజు పోలీసులు ఆయన ఫోన్ తిరిగి ఇవ్వాల్సి వచ్చింది.



## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కించపరుస్తూ పార్లమెంట్ లో మాట్లాడిన నీచుడు అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం రోడ్డు రోకో

తెలుగు వెలుగు ప్రతినిధి

నిన్న జరిగిన పార్లమెంట్ సమావేశాలలో కేంద్ర మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా , ఈరోజు ది 19-12 2024 న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఆఫీస్,సంజీవ రెడ్డి భవన్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ గా వెళ్లి అనంతరం నీచుడు అమిత్ షా దిష్టి బొమ్మ కార్యక్రమం జిల్లా %ాజ% సెల్ ఆధ్వర్యంలో జరిగింది.నిరసన మరియు అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు పాల్గొన్నారు.వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల.సౌజన్య గారు,బి సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహా రావు గారు,జిల్లా బి సి సెల్ అధ్యక్షులు వీరభద్రమ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య గారు సేవాదళ్ అధ్యక్షులు గౌస్,భూక్యా సురేష్ నాయక్,కార్పొరేటర్లు,పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్.కిరణ్,రామయ్య, తదితరులు పాల్గొన్నారు






## అంబేద్కర్ను కించపరిచిన అమిత్ షా, మోడీ వెంటనే రాజీనామా చేయాలి.

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్**

తెలుగు వెలుగు ప్రతినిధి

అంబేద్కర్ పేరును కాకుండా దేవుడిని స్మరించుకుంటే, మీరు జన్మలో స్వర్గా లభిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తప్పుడు వ్యాఖ్యలు చేయడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు నిరసించాలని ఆయన కోరారు. బిజెపి ఆర్ఎస్ఎస్ కేంద్ర పాలకులకు అంబేద్కర్ అంటే చిన్న చూపు అని, వారు వల్లిస్తున్న సామాజిక న్యాయం బూటకమని, నరేంద్ర మోడీ అమిత్ షా మనువాద బావా జాలంతో దేశంలో కుల మతాలు ఉండాలని, ప్రజల మధ్య ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక భేదాలు ఉండాలని కోరుకుంటున్నారని దీనిని బట్టి అర్థం అవుతుందని ఆయన అన్నారు. ఎన్నికల రాజకీయాలకు అంబేద్కర్ను వాడుకుంటూనే, మరొకవైపున అంబేద్కర్ను అడుగడుగునా అవమానపరుస్తూ, దేశంలో దళిత వర్గాలను చిన్నచూపు చూస్తున్నారని, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్తు మతోన్మాద సంఘాలు కులాల మధ్య,మతాల మధ్య కొట్లాటలు పెట్టి హత్యాకాండను కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. అంబేద్కర్ మీద వీరికి ఏమాత్రం ప్రేమ, అభిమానం ఉంటే పార్లమెంట్లో విగ్రహాన్ని పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అమిత్ షా, నరేంద్ర మోడీ బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పి, ఏమాత్రం లౌకిక విలువల మీద నమ్మకం ఉంటే వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాబ్రీ మసీదును కూల్చి మైనారిటీలను ఊచ కోత కోశారని, గుజరాత్లో ముజఫర్నగర్ లో,కర్ణాటకలో, ఉ నాలో దళితుల పైన దారుణమైన హ త్యాకాండను కొనసాగించారని ఇది లౌకిక వాదానికి విరుద్ధమైనదని, బిజెపి పాలకులకు ప్రజల మీద ఏమాత్రం విశ్వాసం లేదని, ఆదానీ,అంబానీల మీద మాత్రమే వారికి ప్రేమ ఉన్నదని ఆయన విమర్శించారు. ఇట్లు, గోకినేపల్లి వెంకటేశ్వరావు కార్యదర్శి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ.



# అమిత్ షా వ్యాఖ్యలతో ముసుగు వీడిపోయింది

**రాష్ట్ర ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ విభాగం కో ఆర్డినేటర్ పి. రఘు నాయక్**

**ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంటులోనే అంబేడ్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు దారుణం**

**బీజేపీపై కాంగ్రెస్ విమర్శలు**

తెలుగు వెలుగు ప్రతినిధి



కేంద్రహోంమంత్రి అమిత్ షా పై రాష్ట్ర ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ విభాగం కో ఆర్డినేటర్ పి. రఘు నాయక్ విమర్శలు గుప్పించారు. అంబేద్కర్ మార్గదర్శకత్వం, స్ఫూర్తిబాటలో నడిచే లక్షలాది మందికి అమిత్ షా వ్యాఖ్యలు అవమానకరమని పేర్కొన్నారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో బీజేపీ మాస్క్ వీడిపోయిందన్నారు. ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంటులోనే అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ద్వేషంతో నిండిపోయిన పార్టీ నుంచి ఇంకేమి ఆశించగలమంటూ కాషాయ పార్టీపై తీవ్రంగా మండిపడ్డారు. 'ఇది బీజేపీ కులతత్వ, దళిత వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శనమని, లోక్ సభ ఎన్నికల్లో 240 సీట్లు వస్తేనే ఇలా ప్రవర్తిస్తుంటే.. ఒకవేళ వాళ్లు 400 స్థానాల్లో గెలిచి ఉంటే కలిగే నష్టాన్ని ఊహించండి అని పేర్కొన్నారు. 400 సీట్ల కాషాయ పార్టీ కలను సాకారం చేసి ఉంటే.. అంబేద్కర్ చేసిన కృషిని పూర్తిగా తుడిచిపెట్టే విధంగా చరిత్రను తిరగరాసి ఉండేవారు' అని కమలం పార్టీపై రఘు ఫైర్ అయ్యారు. షాపై రాజ్యసభలో సభా హక్కుల ఉల్లంఘన (ప్రివిలేజ్ మోషన్) నోటీసు ఇచ్చారని, అమిత్ షా వ్యాఖ్యలు అంబేద్కర్‌ను తక్కువ చేయడమే కాకుండా సభా మర్యాదను తగ్గించాయన్నారు. సభా మర్యాదను కించపరిచినందుకు అమిత్ షా పై చర్య తీసుకోవాలని కోరారు. అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు..

## మరోసారి పెద్ద ఎత్తున గంజాయి చాక్లెట్ గుట్టు రట్టు చేసిన

**సైబరాబాద్ ఎస్ ఓ టి బాలానగర్ టీం**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

విశ్వసనీయ సమాచారం మేరకు %ూూ% బాలానగర్ టీమ్ మరియు జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా జగద్గిరిగుట్ట రింగ్ బస్తీలో కిరాణా దుకాణంపై దాడి చేసి దుకాణం యజమాని బీహార్ కు చెందిన సునీల్ కుమార్ ఝా ను అదుపులోకి తీసుకుని 61 ప్యాకెట్ల లో ఉన్న 2400 (13 కేజీల) గంజాయి చాక్లెట్ల ను స్వాదీనం చేసుకున్నారు.పట్టుబడ్డ సునీల్ కుమార్ ఝా 20 సంవత్సరాల క్రితం కూలీ పనుల కోసం బీహార్ నుండి వలస వచ్చినట్లు తెలుస్తుంది.గంజాయి చాక్లెట్ల ను బీహార్ నుండి తెస్తున్నట్లు తెలుస్తుంది.కొన్నేళ్ల క్రితం కిరాణా షాప్‌ని ప్రారంభించాడు.ఒక్కోచాక్లెట్ రూ.40/- లకు వలస కార్మికులకు అమ్ముతునట్లు తెలుస్తుంది.వీటి మొత్తం ధర రూ. 97,600/-జగత్‌గిరి గుట్ట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,ఆశయాలను సాధించాలని కోరుతూ ఈరోజు %ఏజూఱ% ఆధ్వర్యంలో సదాశివపేట లో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. గురువారం సదాశివపేట లో ఈ సందర్భంగా %ఏజూఱ% పట్టణ కార్యదర్శివినోదమాట్లాడుతూఅంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల భారత దేశం గత 75 సంవత్సరాలలో అన్ని రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది అని తెలిపారుదేశ ప్రజలందరికీ సమాన హక్కులను కల్పించిందిలి. కుల మతాలకు అతీతంగా అందరూకలిసిమెలిసిలిఉంటున్నారంటే దానికి కారణం భారత రాజ్యాంగం అని కొనియాడారులిభారతదేశ ప్రజలందరంబాబాసాహెబ్ సిద్ధాంతాన్ని నమ్మేవాళ్లం, ఎప్పటికీ అంబేద్కర్ ను స్మరించుకుంటూనే వుటాం అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో తాజొద్దిన్,షఫీ అహ్మద్, శంకరమ్మ, ముస్తఫా, జ్యోతి, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# అమిత్ షా వ్యాఖ్యలపై తమిళ నటుడు విజయ్ విమర్శ..

**కొంతమందికి అంబేద్కర్ పేరు అంటే గిట్టదంటూ ట్వీట్!**

**ఇటీవల అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దుమారం**

**అంబేద్కర్ పేరును పదే పదే చెప్పుకునే ఫ్యాషన్ ఇప్పుడు ఉందన్న అమిత్ షా**

**ఆయన వ్యాఖ్యలను తప్పుబడుతూ టీవీకే అధ్యక్షుడు విజయ్ ట్వీట్**

తెలుగు వెలుగు ప్రతినిధి

ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తమిళ సూపర్ స్టార్, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ విమర్శలు గుప్పించారు. కొంతమందికి అంబేద్కర్ పేరు అంటే అలెర్జీ అని విమర్శించారు. ఇంకా చెప్పాలంటే గిట్టదు అని అన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్)లో విజయ్ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ఓ పోస్టు చేశారు. అంబేద్కర్ భారత పౌరులందరికీ స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన సాటిలేని రాజకీయ మేధావి అని విజయ్ కొనియాడారు. అంబేద్కర్ వారసత్వం అట్టడుగు వర్గాలకు ఆశాజ్యోతి అని, సామాజిక అన్యాయానికి, వ్యతిరేక ప్రతిఘటనకు ప్రతీక అని విజయ్ పేర్కొన్నారు.ఆయన పట్ల తనకున్న ప్రగాఢ అభిమానాన్ని నొక్కి చెబుతూ, నిరంతరం అంబేద్కర్ నామాన్ని జపిస్తానని ఈ సందర్భంగా విజయ్ అన్నారు. "అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్.. మన హృదయాలలో, మన పెదవులపై ఆనందంతో ఆయన నామాన్ని జపించుదాం" అని టీవీకే అధ్యక్షుడు పిలుపునిచ్చారు.ఇక ఉత్తర తమిళనాడులోని విక్రవాండిలో తన పార్టీ మొదటి ర్యాలీ సందర్భంగా టీవీకే సైద్ధాంతిక గురువులలో అంబేద్కర్‌ను విజయ్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ ప్రాంతం గణనీయమైన దళిత జనాభాను కలిగి ఉంది. అలాగే విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ థోల్ కంచు కోటగా పరిగణించబడుతుంది. తిరుమావళవన్ స్థాపించిన వీసీకేని గతంలో దళిత్ పాంథర్స్ ఆఫ్ ఇండియా అని పిలిచేవారు.కాగా, డిసెంబర్ 17న రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దేశవ్యాప్తంగా విపక్షాలు కూడా తీవ్రంగా ఖండించాయి. అంబేద్కర్ పేరును పదే పదే చెప్పుకునే ఫ్యాషన్ ఇప్పుడు ఉందని, ప్రతిపక్షాలు తరచూ దేవుడి పేరు జపిస్తే స్వర్గానికి చేరుకునేవారని ఆయన అన్నారు. దీంతో అమిత్ షా వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# క్యాన్సర్ టీకా

**వచ్చే ఏడాది నుంచే ఉచితంగా అందుబాటులోకి: రష్యా ప్రకటనల**

తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రాణాంతక క్యాన్సర్ నివారణకు రష్యా సైంటిస్టులు అత్యుత్తమ వ్యాక్సిన్(టీకా) అభివృద్ధి చేశారు. వచ్చే ఏడాదే ఇది అందుబాటులోకి రానుంది. విశేషం ఏమిటంటే.. ఈ టీకా పూర్తిగా ఉచితం. కొత్త సంవత్సరం ఆరంభంలో క్యాన్సర్ నివారణ టీకాను విడుదల చేయబోతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. తమ సొంత ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్‌ను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని రష్యా ఆరోగ్యశాఖకు చెందిన రేడియాలజీ మెడికల్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ జనరల్ ఆండ్రీ కాప్రిన్ చెప్పారు. ఈ టీకా మనిషి శరీరంలో క్యాన్సర్ కణాల వ్యాప్తిని సమర్థంగా అడ్డుకుంటుందని సైంటిస్టులు చెబుతున్నారు. ??క్యాన్సర్ గడ్డ మరింత పెరగకుండా నివారిస్తుందని పేర్కొంటున్నారు. అయితే, ఏ రకం క్యాన్సర్‌ను నివారిస్తుంది? ఎలా పని చేస్తుంది? వ్యాక్సిన్ పేరు ఏమిటన్నది ఇంకా బయటపెట్టలేదు. క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసే విషయంలో తమ పరిశోధకులు చాలావరకు విజయం సాధించారని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో స్వయంగా ప్రకటించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా కూడా టీకాను అభివృద్ధి చేసింది. అది గత ఏడాది నుంచే అందుబాటులోకి వచ్చింది.




## సీఎం కప్ కి స్టేట్ కుఎంపికైన... గిరిజన ఆణిముత్యాలు..

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 19,తెలుగు వెలుగు ప్రతినిధి

తల్లాడ మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామానికి చెందిన సింధు ప్రియా, రామ్ చరణ్ నాయక్ అనిల్ కుమార్ నాయక్ లు. సీఎం కప్ కి స్టేట్ కు గిరిజన ఆణిముత్యాలు ఎంపికయ్యారు.నేడు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో జరిగిన సీఎం కప్పు పోటీలో 1).ధర్మసోత్.సింధు ప్రియా. అట్లాటిక్స్ లో. 400 మీటర్ ద్వితీయ స్థాయిలో. మరియు లాంగ్ జంప్ లో ద్వితీయ స్థాయిలో మెడల్.. 2).ధర్మసోత్.అనిల్ కుమార్ నాయక్. అట్లాటిక్స్ లో ట్రై అక్ లాన్.సి లో ద్వితీయ స్థాయిలో మెడల్ ను సాధించారు. 3).ధర్మసోత్.రామ్ చరణ్ నాయక్. జూడో గేమ్ లో. ప్రథమ స్థానాన్ని కైలాసం చేసుకోవడం జరిగింది. 27.12.24.నా హనుమకొండలో జరగబోయే. సీఎం కప్పుకు తల్లాడ మండలం. రంగం బంజర్. గ్రామం నుండి ఈ ముగ్గురు అన్నదమ్ములు. స్టేట్ కు వెళ్లనున్నారు అని వారు తెలిపారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తితో విజయం కోసం దీక్షతో కృషి చేశారన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక దృఢత్వాన్ని ఇస్తాయన్నారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా అత్యంత అవసరమైనవిగా భావించాలని తెలిపారు. ముగ్గురు అన్నదమ్ములకు అభినందనలు తెలియజేశారు. క్రీడలకు ఎంపికైన ముగ్గురిని తల్లాడ మండల ప్రజలు అభినందించారు



# రైతు రుణమాఫీ చేస్తానని రైతులను నమ్మించి మోసం చేసిన

రైతులతో ఓట్లు వేయించుకున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం

-మాజీ మార్కెట్ చైర్మన్

లక్ష్మారెడ్డి,మాజీ ఎం.పి.పి కృష్ణా

నాయక్ ఆధ్వర్యంలో

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 19**

**తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి జిల్లా కేంద్రం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ పై విలేకరుల సమావేశం నిర్వహించారు.

మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి,మాజీ ఎంపిపి కృష్ణా నాయక్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ గురించి రేవంత్ రెడ్డి ఏ నియోజక వర్గానికి వెళ్ళిన రైతు రుణమాఫీ విషయంలో ఎవరైనా రైతులు రుణం తీసుకొని వారు ఉంటే కచ్చితంగా మేము రైతు రుణమాఫీ మొదటి ప్రాధాన్యతగా మాఫీ చేస్తామని రైతులను నమ్మించి పెద్ద ఎత్తున ఓట్లు వేయించుకున్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూడా ఈ నియోజకవర్గానికి వెళ్ళితే అక్కడ ఉన్న దేవుళ్ళ మీద ఓట్లు వేసి కచ్చితంగా రుణమాఫీ చేస్తామని రైతులను ప్రభుత్వం వచ్చి కొన్ని రోజులే అయింది అని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారు తర్వాత రుణమాఫీ గురించి మర్చిపోయి వాళ్లు రుణమాఫీ చేయడానికి వాళ్లు ఎంచుకున్న ప్రక్రియనే తప్పు వనపర్తి నియోజకవర్గం లో రైతుబంధు తీసుకున్నా రైతులు దాదాపు 90 వేల మంది ఉన్నారు 90000 మంది రైతులకు రైతుబంధు మొత్తం కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని సీజన్లో కలిపి 907 కోట్ల రూపాయలు రైతుబంధు రూపంలో చెల్లించారు దాదాపు 93 వేల మంది రైతులకు రైతుబంధు వస్తుంటే దాంట్లో కనీసం 80శాతం మంది అయినా బ్యాంకులో కెళ్ళి రుణాలు తీసుకుంటారు అంటే దాదాపు 72,000 మంది రైతులు బ్యాంకుల నుండి రుణాలు తీసుకుంటారు అర్హులను ఏ విధంగా ఎంపిక చేసి దానిలో భాగంగా చేసింద్రు ఆ విధానమే తప్పు ఆ రైతుబంధు తీసుకున్న ప్రతి రైతు రుణం తీసుకుంటారు కొంతమంది అనివార్య కారణాలవల్ల 20 శాతం మంది రుణాలు తీసుకోకపోయినా దాదాపు 70000 మంది రైతులు రుణాలు తీసుకున్నా రైతులు ఉంటారు నియోజకవర్గంలో మొత్తం రుణమాఫీ కింద అర్హులను ప్రభుత్వం సెలెక్ట్ చేసింది 43, 601 మందిని సెలెక్ట్ చేశారు మిగతా సగం మంది ఏమైపోయింద్రు ఎక్కడ ఉన్నారని ఏ





ముఖ్యమంత్రి మంత్రి చెప్పడని అదేవిధంగా లక్షలోపు ఉన్నవాళ్లు వ్యవసాయ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు అర్హులైన రైతులు 30,136మంది రైతులు ఉన్నట్లుగా గుర్తించారు ఇప్పటివరకు రుణమాఫీ వచ్చిన రైతులు 20307 మందికి రుణమాఫీ జరిగింది ఇంకా 9829 మంది ఇంకా మిగిలి ఉన్నారు వనపర్తి నియోజకవర్గం లో మొత్తం 43601 మంది ఉంటే 28 406 మందికి రుణమాఫీ అయింది ఇంకా 15 వేల195 మందికి రుణమాఫీ కాలేదు పాలకులు మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని పాలకులకు పాలన మీద పట్టు లేదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యకర్తలు జిల్లా కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి హుజురాబాద్ మండల అధ్యక్షులుగా రాచర్ల వేణు నియామక ఉత్తర్వులు జారీ చేసిన

రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,

రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది సుంకనపల్లి రాము

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 19**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల అధ్యక్షులుగా రాచర్ల వేణును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య,ఉత్తర్వులు జారీ చేశారు. హుజరాబాద్ పట్టణంలో జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సామాజిక అంశాలపై చర్చించి అనంతరం ఈ నియామకాలను అందించారు.అవినీతి,అక్రమాలకు తావులేని సమాజం కోసం బాధ్యతగల భారత పౌరులుగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ప్రతి పౌరుడు తమ హక్కులు,బాధ్యతలను తెలుసుకోవాలని, హక్కులకు భంగం కలిగినా, ఉల్లంఘన జరిగినా భారత రాజ్యాంగ చట్టాల ప్రకారం ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు..కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది సుంకనపల్లి రాము,హనుమకొండ జిల్లా అధ్యక్షులు విసంపల్లి నగేష్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పులుగు లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దాతృత్వం

**తెలుగు వెలుగు ఖమ్మం డిసెంబర్ 19**

తెలంగాణ మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల బాలికలు 1 లో డిజిటల్ తరగతుల నిర్వహణకు మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి దాతృత్వం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ గౌరవ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి పొంగులేటిశ్రీనివాసరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఖమ్మం రాపర్తి నగర్ 1 వ డివిజన్ పరిధిలో గల మైనారిటీ జూనియర్ గురుకుల కళాశాల ఖమ్మం బాలికలు - 1 లో డిజిటల్ తరగతుల సౌకర్యాన్ని అందించేందుకు ప్రత్యేక సహకారం అందించబడింది. ఈ సందర్భంగా, మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై, డిజిటల్ పరికరాలను విద్యార్థుల సేవలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆధునిక సౌకర్యం విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు, ఆధునిక సాంకేతికత ద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు. "ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా తీర్చిదిద్దటంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అలాగే గౌరవ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రభుత్వ విద్యా రంగానికి ప్రాధాన్యం ఇచ్చి, విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు," అని చెబుతూ పాలేరు నియోజక వర్గంలో ఉన్న ప్రతీ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చి దిద్దుతున్నారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ అఖిల మాట్లాడుతూ, ఈ డిజిటల్ పరికరాలు అందించడంలో కీలక పాత్ర పోషించిన గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ సదుపాయం విద్యార్థుల స్థాయి పెంచడమే కాకుండా, వారి భవిష్యత్‌కి బలమైన పునాది వేస్తుంది," అని అలాగే ఈ ప్రారంభోత్సవం విద్యార్థులకు ఉత్తేజాన్ని అందించి, వారిలో సాంకేతిక విద్యపై ఆసక్తిని పెంపొందించడానికి దోహదపడింది అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజశేఖర్ గారు,1 వ డివిజన్ కార్పొరేటర్ తేజవత్ హుస్సేన్, అనంత రాములు గారు,కళాశాల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులుతో పాటు ప్రిన్సిపల్ అఖిల పాల్గొన్నారు.




## అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ది

అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడించిన కాంగ్రెస్...

అంబేద్కర్ ను గౌరవిస్తూ, ఆయన ఆశయాల కోసం కృషి చేస్తుంది బిజెపి...

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 19**

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ వేదికగా నిన్నటి రోజున అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పనిగట్టుకొని వక్రీకరించి దుర్మార్గ రాజకీయాలు చేస్తుందని, అంబేద్కర్ ను , రాజ్యాంగాన్ని గౌరవించని చరిత్ర కాంగ్రెస్ కే ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున బిజెపి జిల్లా కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచి, దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిందెవరని ప్రశ్నించారు. అంబేద్కర్ పై గౌరవం లేకుండా ఆయనను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర కాంగ్రెస్కే ఉందన్నారు. అంబేద్కర్ లాంటి మహానీయుడి విషయంలో కాంగ్రెస్ ఎప్పుడు పనికిమాలిన రాజకీయాలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజ్యాంగాన్ని బిజెపి మారుస్తుందని, రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని దుష్ప్రచారం చేసి, ప్రజల ను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి నీచ రాజకీయాలు చేసిందన్నారు. నేడు మళ్లీ అదే విధంగా పార్లమెంట్ వేదికగా కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి మాట్లాడిన వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా దుష్ట రాజకీయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ కుట్రలు, పనికిమాలిన రాజకీయాలు దేశ ప్రజలందరికీఅర్థమవుతున్నాయని, వారి ఆందోళన , నిరసన కార్యక్రమాలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వ హయాంలోనే అంబేద్కర్ కు భారతరత్న వచ్చిందన్నారు. బిజెపి సహకారంతో అంబేద్కర్ రాజ్యసభలో అడుగుపెట్టారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2014 నుండి అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయ సాధనలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ ను గౌరవిస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ముందుకు కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. ఇట్టి సమావేశంలోబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు వాసాల రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ నాయకులు ,గుంజేటి శివ,కొత్తపల్లి కౌన్సిలర్ శేకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాంపల్లి శ్రీనివాస్, ఓ బి సి మోర్చ నాయకులు అడిచేర్ల రాజు,బీజేపీ మండల అధ్యక్షులు సంతోష్,రతన్,శేకర్,ఆవుదుర్తి శ్రీనివాస్,తనుకు సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## పి ఎఫ్, ఈఎస్ఐ ప్రతి కార్మికుని హక్కు..

అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికులకు సమస్యలు...

బి ఎం ఎస్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 19**

కార్మికుడికి కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ ప్రధాన హక్కు లాంటివని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్ అన్నారు.కార్మిక సంపర్క్ అభియాన్ లో బాగంగా గత రెండు రోజులుగా రాధాకృష్ణన్ కరీంనగర్ జిల్లాలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ , జిల్లా నాయకులతో కలిసి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లోని లేబర్ అడ్డ కార్మికులు , స్ట్రీట్ వెండర్స్, హ్యాండ్లూమ్ వర్కర్స్, బేకరీ వర్కర్స్, షాపింగ్ మాల్స్ లో ఉద్యోగులు, పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్, బీడి కార్మికులను సమస్యలను బి ఎం ఎస్ నేతలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పిఎఫ్ , ఈఎస్ఐ సమస్యలు ఉన్నాయని కార్మికులు ఈ సందర్భంగా బి.ఎం.ఎస్ నేతల దృష్టికి తీసుకువచ్చారు. బిఎంఎస్ నేతలు రాధాకృష్ణన్, పప్పుల సురేష్ లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలకు ప్రదాన కారణం యాజమాన్యాలకు అధికారులు ఇచ్చే అలసత్వం, నిర్లక్ష్యమే కారణమేనన్నారు. స్టేట్ వండర్స్ అమ్మకాలు జరిపే ప్రదేశాలు చూపించకుండా వారిని వేధింపులకు గురి చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు రేణిగుంట శంకర్, నక్క అరుణ్, రమణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఇది లగచర్ల రైతుల విజయం మెతుకు ఆనంద్

**వికారాబాద్ జిల్లా తెలుగు వెలుగు**



వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల లో జరిగిన ఘటన మరియు రైతులపై అదేవిధంగా వారి తరపున నిలిచిన మాజీ శాసనసభ్యులు నరేందర్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసుల నుండి విముక్తి. రేవంత్ రెడ్డి ధన దాహానికి బలై, ఆదానికి మరియు అతని బంధువులకు కట్టబెట్టటానికి రైతుల పొలాలు లాక్కోవడానికి వచ్చిన అధికారులను వెనక్కి పంపిన రైతుల సంగతి మనకు తెలిసిందే. వారిపై అక్రమ కేసులు పెట్టి, బేడీలు వేసి, జైలుకు పంపి దాదాపు 37 రోజులు వాళ్ళని ఇబ్బంది పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై, రైతులు మరియు మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి విజయం సాధించి ఎట్టకేలకు బెయిలు పొందడం జరిగింది. ఇది చాలా సంతోషకరమైన విషయం. కాంగ్రెస్ గవర్నమెంట్ కావాలని వీరి ఫైల్స్ ని కోర్టులో ఆలస్యంగా అందజేసి చేసి కోర్టులను కూడా తప్పుదోవ పట్టించడం జరిగింది. గతంలోనే నరేందర్ రెడ్డి పై పెట్టిన మూడు కేసులలో రెండింటి, లను కొట్టేయమని హైకోర్టు ఆదేశించిన సంగతి మనందరికీ తెలిసిందే. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రజలు మరియు ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలను మానుకొని, రైతులకు అదేవిధంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవే

## భాస్వరమ్ కరిగించే బ్యాక్టీరియా ప్రదర్శన

**కూసుమంచి తెలుగు వెలుగు డిసెంబర్ 19**

కూసుమంచి మండలంలోని రాజుపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పి ఎస్ బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా మరియు ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అని, తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటర్ పి ఎస్ బి ద్రావణాన్ని కలిపి చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.



## అల్ ఇండియా బహుజన సేవ్ సంఘ్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసిన

ఏ.ఐ.బి.యస్.యస్ కమిటీ సభ్యులు డాక్టర్ శంకర్ నాయక్

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ యం.ఎల్.సీ సభవత్ రాములు నాయక్

బంజారాల ఆత్మీయ సమ్మేళనం

అత్యధికంగా పాల్గొన్న బంజారా నాయకులు శంకర్ నాయక్

మన సమస్యలు మనం పరిష్కరించుకోవాలి:రాములు నాయక్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లో కొత్తగూడెం క్లబ్ నందు డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో లిఅల్ ఇండియా బహుజన సేవ్ సంఘ్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో మాజీ యం.ఎల్.సీ తెలంగాణ ఏ.ఐ.బి.యస్.యస్ ప్రసిడెంట్,రాములు నాయక్ మరియు ఏ.ఐ.బి.యస్.యస్ కమిటీ సభ్యులు డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఏ.ఐ.బి. యస్.యస్ అంటే ఒక గొప్ప సంగం ఈ సంగం లో పని చేసిన వారు మహారాష్ట్ర లో రెండు సార్లు ముఖ్యమంత్రి అయినారు,పొలిటికల్ గా మనం ఎదగాలని, మనకు భారత దేశంలో అత్యధికంగా మన బంజారాలు ఉన్నారు అందరం కలిసి కట్టుగా ఉండి ముందుకు వెళ్ళాలని,ఇంత అత్యధిక జనాభా కలిగిన కానీ మనకు నామినేటెడ్ పోస్టులు ఎందుకు దక్కడం లేదు,ఎక్కడ తప్పు జరుగుతుంది అనే అంశం కోసం అందరం చర్చించుకోవాలి,మామ జాతి బిడ్డలు అందరూ కూడా ఐకమత్యంతో ఉండాలి ఎవరికి ఏ కష్టం వచ్చిన ముందుండాలి,ఢిల్లి లో ఇప్పుడు ఉన్న పార్లమెంట్ కూడా మన బంజారులది,మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలి,మన ఎదుగుదలను మనమే కాపాడుకోవాలి ,అదే విధంగా మన హైదారాబాద్ లో బంజారా హిల్స్ కూడా మన బంజారులది,మనం దేనిలో కూడా తక్కువ కాదు రాజకీయంగా కూడా ఇంకా బలపడాలి,మన బంజారులము తలచుకుంటే ఏ ప్రభుత్వాన్ని అయిన పడగొట్టే సామర్థ్యం మనకు మాత్రమే ఉంది మొన్న జరిగిన ఎన్నికల్లో కెసిఅర్ ప్రభుత్వం ఓడింది అంటే కేవలం మన బంజరులదే కీలక పాత్రని రాములు నాయక్,శంకర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమములో: ధల్ సింగ్ నాయక్,రాజేష్ నాయక్,హతిరం నాయక్,శంకర్,రమేష్ నాయక్,లక్ష్మణ్ నాయక్,దయానంద్,మరియు బంజారా నాయకులు అత్యధికంగా పాల్గొన్నారు





# బోనబోయిన పాపయ్య కుటుంబాన్ని విరామర్శించిన

## మేకల మల్లి బాబు యాదవ్

**ఖమ్మం తెలుగు వెలుగు డిసెంబర్ 19**

జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ నాయకులు చిమ్మపూడి గ్రామానికి చెందిన జోనబిన పాపయ్య యాదవ్ కుమారుడు వెంకటేష్ ఇటీవల అకాల మరణం చెందాడు.వారి కుటుంబాన్ని అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పరామర్శించి, మృతుడు వెంకటేశు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చేతికి అంది వచ్చిన కొడుకు 25 సంవత్సరాల వయసులో కుమారుడు చనిపోవడం ఏ తల్లిదండ్రుల కైనా చాలా బాధాకరంగా ఉంటుందని, ఇది చాలా దురదృష్టకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు . కుమారుని ఆత్మకు శాంతి చేకూరాలని, పాపయ్య కు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు బట్టు కోటేశ్వరరావు, జోన బోయిన అచ్చయ్య ఎర్ర దామోదర్ రెడ్డి, జాన బోయిన నవీన్,బట్ట లాలయ్య, జోన బోయిన సందీప్, పల్లపాటి అచ్చయ్య, శెట్టి నరేష్, తెల్లబోయిన ఉపేందర్, సత్తి రాజు, షేక్ జానీ మియా, జోన బోయిన వెంకటమ్మ, మంగమ్మ, అల్లం ఉష, గణపారపు పార్వతి, ఎనిశెట్టి లలిత, ఎనిశెట్టి నాగమణి, షేక్ జాన్ బి, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు కొరకు కమీషనర్ కు విన్నపము.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 19**

కరీంనగర్ వరంగల్ రోడ్డును ఆనుకుని ఉన్న హుజురాబాద్ పట్టణ ప్రాంతంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల బారినుండి ప్రజలను కాపాడాలని పివిసేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కమీషనర్ సమ్మయ్య కి వినతిపత్రాన్ని అందించారు.జనాభా పెరుగుదల ,గతంలో కన్నా ప్రజల అవసరాల దృష్ట్యా రోడ్డుపై కి వచ్చివెళ్ళే సందర్భంలో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అవసరమని కమీషనర్ సమ్మయ్య ప్రజలకి సూచించారు. వినతిపత్రాన్ని పరిగణలోకి తీసుకుని తక్షణమే ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.జాతీయ రహాదారికి పట్టణము రెండు వైపులా విస్తరించి ఉన్నందున జనాబారద్దీ ప్రాంతాలల్లో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాట్లు చేయాలని,తరచు ప్రమాదాలు జరిగే ప్రాంతాలని గుర్తించాలని,.ఇటీవల ప్రభుత్వ ఉద్యోగి కారు తో ప్రమాదానికి గురై మరణించాడని ,అధికారులు వెంటనే స్పందించి రహాదారిపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసి ప్రమాధాలని నివారించాలని సిద్ధార్థ నగర్ కాలని అధ్యక్షులు సాగి వీరభద్రారావు,పివి సేవాసమితి అధ్యక్షులు తూము వెంకట రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బి.సంపత్ రెడ్డి బి మనోజ్,కాసర్ల శ్రీహరి,రావుల తిరుపతి రెడ్డి.పసులస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి పైప్ లైన్ మరమ్మతలు చేయించిన

## 28 వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ అలీ భాయ్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 19**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి 28వ వార్డ్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వెనకాల గత కొన్ని రోజులుగా సింగరేణి పైపు లైన్ నుంచి నీరు లీకేజై ఇండ్ల ముందటికి చేరి రోజు నడవడానికి ఇబ్బంది అవుతుందని వార్డు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ అలీ భాయ్ ,తెలియ పరచగా,వారు సింగరేణి అధికారులకు ఫిర్యాదు చేసి, దగ్గరుండి మరమ్మతులు చేయించడం జరిగింది,తక్షణమే స్పందించిన వార్డ్ ఇంచార్జ్ అలి భాయ్ ,సింగరేణి అధికారులకు వార్డు ప్రజలు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు.వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ 28 వ వార్డు ప్రెసిడెంట్ గద్దెల ధర్మేందర్ మరియు ప్రజలు పాల్గొన్నారు.





# ఏఎన్ఎమ్ లకు రాత పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి

## ఏఎన్ఎమ్ నీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ.ఎ ఎన్.ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు,వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు,ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండ రెగ్యులర్ చేయాలని ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సూపర్డెంట్ శ్రీవాణి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని వీడడం లేదన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎం అందర్నీ డైరెక్ట్ గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్మెంట్ చేస్తామని అంటున్నదన్నారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు చర్చల అనంతరం ఎలా పెరిగాయని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన కనుక లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎం లందరినీ రెగ్యులర్ చేయడానికి అవకాశం ఉంటుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా రాత పరీక్ష ద్వారానే పోస్టుల్ని నింపుతామని కూర్చోవడం మూలంగా రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు నష్టపోతారని అన్నారు. రాత పరీక్ష అంటే కొత్తగా వచ్చిన విద్యార్థులతో వీరి పోటీ పడడమే, దీనివల్ల వీరికి నష్టం జరుగుతుంది. ఇదే వైద్య ఆరోగ్యశాఖలో గతంలో పారామెడికల్ సిబ్బందిని మరియు మెడికల్ ఆఫీసర్లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసినప్పటికీ ఏఎన్ఎంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి ఎందుకు అవలంబిస్తున్నది అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఉండకుండా కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో సమ్మెలోకి వెళ్తామని అన్నారు, ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏఎన్ఎం లకు రాత పరీక్ష విధానాన్ని రద్దుచేసి అందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు మాధవి, సంపూర్ణ,దీపిక విజయా, కళ్యాణి,శ్రావణి పద్మ,తదితరులు పాల్గొన్నారు




# ఎక్లేసియా మినిస్ట్రీ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 19**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎక్లేసియా మినిస్ట్రీ రెవరెండ్ డాక్టర్ డి దేవిద్రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు బుధవారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అంతర్జాతీయ వర్తమాని బిషప్ దేనియల్ డి కళ్యాణపు హాజరై క్రీస్తును గురించి ప్రత్యేక సందేశం అందించారు. ఏసుక్రీస్తు ఒక ప్రాంతము ఒక దేశము వాడు కాదని ప్రపంచ శాంతి దూతగా పాప విముక్తి కోసం సిలువలో ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహనీయుడని అన్నారు. ప్రేమ శాంతి దయ గుణాలను క్రీస్తును చూసి ప్రతి ఒక్క వ్యక్తి శాంతి మార్గంలో నడిచి దేశ శాంతి కోసం పాటుపడాలని బిషప్ దేనియల్ డి కళ్యాణపు బోధించారు. ఈ వేడుకలకు ఎక్లేసియా ఫుల్ గాస్పల్ మినిస్ట్రీ యవ్వనస్తులు, పిల్లలు పాటలతో స్కిట్లతో ప్రజలను అలరించారు. మరొక అతిథి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేయించుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా ఉండాలని, శాంతియుతంగా జీవించాలని పిలుపునిచ్చారు. బిషప్ తో కలిసి శ్రీనివాస్ పాస్టర్లు ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి కేకుతోపాటు పండ్లు అక్కడికి వచ్చిన అందరికీ పంపిణీ చేశారు. సంఘ దైవజనులు దేవిద్రాజు దయామని దంపతులు సంఘ సభ్యులతోపాటు క్రైస్తవులే కాకుండా క్రైస్తవేతరులు కూడా హాజరు కాగా వీరందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో పాస్టర్స్ ఏసుదాసు, రెవరెండ్ డాక్టర్ పి ఆర్ నెల్సన్, ప్రేమ్ కుమార్, ఆనంద్, మార్క్, సామ్సన్ జాషువా, ఏలియా తోపాటు సుమారు 800 మంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.




# ఎన్ హెచ్ ఆర్ సి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా మాల్వేకర్ ధర్మేందర్

## నియామక ఉత్తర్వులు జారీ చేసిన

## రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య.

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 19**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ చైర్మన్ స్వప్న యం ఆదేశాల మేరకు జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక ఉద్యమకారులు మాల్వేకర్ ధర్మేందర్ ను నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ... ప్రజలు తమ హక్కులు, విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని, పూర్తి స్థాయి జిల్లా కమిటీతో పాటు నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండల కమిటీల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేయాలని మేధావులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. నూతనంగా నియామకమైన జిల్లా కమిటీ అధ్యక్షులు మాల్వేకర్ ధర్మేందర్ మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, పాటి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఇంజం సాంబశివరావు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పాముల నారాయణ,రాష్ట్ర కమిటీ సభ్యులు పృథ్వీరాజ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం మాకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నీతి నిజాయితీతో నిర్వహిస్తు రాష్ట్ర కమిటీ ఆదేశాలకు లోబడి పనిచేస్తామన్నారు.



# అంబేద్కర్ గురించి చులకనగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వైఖరి రాజ్యాంగ విరుద్ధం

## చింతకింది కుమారస్వామి.ప్రధాన కార్యదర్శి వరంగల్ జిల్లా బీసీ హక్కుల సాధన సమితి

**వరంగల్ జిల్లా ప్రతినిధి , తెలుగు వెలుగు డిసెంబర్ 19**



బీసీ హక్కుల సాధన సమితి ఖండన. నిన్న అనగా 18వ తేదీ రోజు రాజ్యసభలో రాజ్యాంగం గురించి జరిగిన చర్చలో పాల్గొన్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగం రచించిన అంబేద్కర్ గురించి చులకనగా హేళనగా మాట్లాడటాన్ని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తున్నది. రాజ్యాంగం ద్వారా చదువుకొని జ్ఞానం పెంచుకొని రాజకీయ రంగంలో అడుగుపెట్టి కేంద్ర ప్రభుత్వంలో హెూం శాఖ మంత్రిగా ఎదిగిన అమిత్ షా, తన మనువాద రాజ్యాంగాన్ని అమలు పరచటానికి తరహతలాడుతున్నట్టు అమిత్ షా వాఖ్యలను బట్టి అర్థమవుతున్నది. అంబేద్కర్ గురించి పదేపదే దేశ ప్రజలు చర్చించుకోవడం ఒక ఫ్యాషన్ గా మారిందని,అదే భగవంతుని తలుచుకుంటే స్వర్గం ప్రాప్తిస్తుందని చెప్పడం మత రాజ్యాంగాన్ని స్థాపించాలనే తమ వ్యూహాన్ని చెప్పకనే చెప్పారు. భగవంతుడు మతం అనేది భారత ప్రజల వ్యక్తిగత విశ్వాసాలకు సంబంధించినది. కానీ భారత రాజ్యాంగం మతాతీతమైనది. మతాతీతమైన రాజ్యాంగం ద్వారా ఎన్నికై పదవులు వెలగబెడుతూ దేశ సంపదను దోచుకుంటూ దేశ ప్రజలను రాజ్యాంగం గురించి చట్టసభల గురించి ఆలోచించకుండా, మతం గురించి ,భగవంతుని చుట్టూ ఆలోచించేటట్టు బిజెపి చేస్తున్న కుట్రపూరితమైన చర్యలను హిందూ మతంలోని బీసీలతో సహా దళితులు గిరిజనులు హేతుబద్ధంగా ఆలోచించాలి .గుడిని భగవంతుడిని బహుజనులకు అప్పగించి, పార్లమెంటు రాజ్యసభ అసెంబ్లీ లాంటి చట్టసభలను ఈ అగ్రకులాలు కబ్జా చేయాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని తరగతుల వారు చట్టసభల్లో సకల రంగాల్లో తమ తమ వాటాలకై నినదించడాన్ని మనువాద సిద్ధాంత పరులైన బిజెపికి నచ్చటం లేదు. అందుకే మరొక్కసారి భగవంతుని గురించి ప్రత్యక్షంగా రాజ్యాంగబద్ధమైన రాజ్యసభలోనే అమిత్ షా మాట్లాడడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. రాబోయే రోజుల్లో రాజ్యాంగానికి బిజెపి వలన తీవ్ర ప్రమాదం ఏర్పడనుందనేది స్పష్టం అవుతుంది.అందుకే బీసీలు దళితులు ఐక్యమై ఈ మనువాదుల కుట్రలనుండి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. చింతకింది కుమారస్వామి.ప్రధాన కార్యదర్శి వరంగల్ జిల్లా బీసీ హక్కుల సాధన సమితి

# అక్రమ అరెస్టులకు బెదరం, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం

## మాల అనుబంధ కులాల హక్కుల పరిరక్షణ ఐక్య వేదిక

## రాష్ట్ర కన్వీనర్ బండారి బాల కిషన్

**తెలుగు వెలుగు డిసెంబర్ 18 శంకర్ పల్లి:**

మాలల హక్కుల అణిచివేతలపై కుట్రలను నిరసిస్తూ చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి రేవంత్ సర్కార్ ముందస్తుగా గృహనిర్బంధాలు చేసి, పోలీస్ స్టేషన్లకు తరలించ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాల, మాల అనుబంధ కులాల హక్కుల పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బండారి బాలకిషన్ అన్నారు దళితుల మధ్యన చిచ్చుపెట్టి, ఎస్సి రిజర్వేషన్లు ను పూర్తిగా తొలగించే కుట్ర జరుగుతుందని,ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ మరియు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేసి ఎస్సీల అభివృద్ధికి కృషి చేయాలని, ఎస్సీల జనాభా దామాషా ప్రకారం 25 శాతం ఇంకా రిజర్వేషన్లు పెంచాలని ఈడబ్ల్యూఎస్ కోటాను కేవలం ఉన్నత వర్గాల వారికే పరిమితం చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల వారికి కూడా ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. అంబేద్కర్ వాదులుగా, రాజ్యాంగ పరిరక్షకులుగా దళితులకు జరుగుతున్నటువంటి అన్యాయాలను పసిగట్టి పోరాటాలు చేస్తున్న క్రమంలో ప్రభుత్వాలు దళితులందరి హక్కులను నిర్వీర్యం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.ప్రభుత్వ అరెస్టులకు మేము అదిరేది బెదిరేది అస్సలు లేదు, మా పోరాటాన్ని మరింత తీవ్రతరం చేసి మాలల హక్కులు, దళితుల హక్కులు మరియు రాజ్యాంగ పరిరక్షణ కోసం వెనకడుగు వేయమని ఏ పోరాటానికైన సిద్ధమని ఈ సందర్భంగా తెలియజేశారు. శంకర్ పల్లి పోలీసులు అరెస్టు చేసిన వారిలో మల్లె పూల శంకరయ్య, మాల వికాస్, మాల నర్సింలు, ఎల్లకొండ వెంకటేష్, బి రాములు తదితరులు ఉన్నారు



# గొల్లకురుమలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

. జిఎంపిఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్.

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**



వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీని అమలు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ హెచ్చరించారు.ఈ రోజు జిఎంపిఎస్. రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గొల్లకురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని హామినిచ్చి మోసం చేస్తున్నందుకు నిరసనగా ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో "ధర్నా" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ అధ్యక్షత వహించగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా, అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలివ్వకుండా డి.డి.ల డబ్బులు రిటర్న్ ఇచ్చిందని విమర్శించారు. దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ ద్వారా రెండవ విడుత గొర్రెల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదు. రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదు. తగినన్ని నిధులు కేటాయించి అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ మూడు నెలలకోసారి నట్టల నివారణ మందులు తాగించాలి. అన్ని రకాల మందులు, వాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలి. పశు వైద్యశాలల పని వేళలు ఉదయం 7గం?లనుండి ప్రారంభించేలా మార్పులు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయని, అలాగే గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయని రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని, కేంద్ర ప్రభుత్వ ఎన్.ఎల్.ఎం.పథకంలో గొల్లకురుమ యువతకు 50శాతం రిజర్వేషన్‌తో గొర్రెల ఫామ్స్ ఏర్పాటు చేయించాలి. మహబూబ్‌నగర్‌లో ఉన్న దక్కనిజాతి గొర్రెల పరిశోధన కేంద్రానికి 350 ఎకరాలు భూమి కేటాయించి తెలంగాణ నల్ల గొర్లను అభివృద్ధి పరుచాలని కోరారు. కొత్త జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్‌లు విడదీసి రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. పశు సంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరు. ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరని కలిసే అవకాశం ఇవ్వటం లేదు. శాఖకు శాశ్వత డైరెక్టర్, ఇతర అధికారు లు లేరు. సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గొల్లకురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి. శాఖకు మంత్రిని కేటాయించి, శాశ్వత డైరెక్టర్‌ను ఇతర అధికారులను నియమించాలి. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వృత్తి సంఘాల రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.రమణ మాట్లాడుతూ ప్రభుత్వం హామీనిచ్చినట్లు కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు ఇస్తున్నట్లు 50 సంవత్సరాలు దాటిన గొర్లకాపరులకు నెలకు రూ. 5,000/%-% పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదాల్లో మరణించే గొర్లకాపరులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగళ్ల(సంత)ను సొసైటీలకు కేటాయించి, జీవాల అమ్మకాలు తూకం పద్దతిలో జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో జిఎంపిఎస్ నిర్వహించే ఉద్యమానికి అన్ని వృత్తిసంఘాలు చేయూతనిస్తాయని తెలిపారు. బి.సి.జనసభ వ్యవస్థాపక అధ్యక్షులు రాజారాం యాదవ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ కురుమ యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వడంలేదన్నారు. రాష్ట్ర ఫెడరేషన్‌కు ఇప్పటి వరకు కనీసం ఛైర్మన్‌ను కూడా నియమించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని, స్కిల్ యూనివర్సిటీకి కొమురయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాదవ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మేకల క్రిష్ణ యాదవ్, వివిధ వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు మల్లేషం, జి.నాగరాజు, బి.అశోక్, కె.లింగయ్య. ఎం.రాజు, ఎ.యాదగిరి, పి.మధుకర్, ఎ.కొమురయ్య, ఎ.మల్లేష్, కె.సురేష్, వి.రవి, కడెం లింగయ్య, ఎం.దేవేందర్, చల్ల మల్లయ్య, దయ్యాల నర్సింహ్మా, జి.శ్రీశైలం, ఎస్.రమేష్, పయ్యావులు మల్లయ్య, మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణ కి సహకరించండి

-ఏబిసిడి వర్గీకరణ న్యాయమైంది
-దీనికి మిగతా అన్ని కులాలు సహకరించాల్సిందే
-వర్గాలుగా విడిపోయి సోదరులుగా కలిసుందాం
-మాజీ జస్టిస్ శమీమ్ అక్తర్ కి జిల్లా కమిటీ తరపున మెమోరాండం సమర్పణ
మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎమ్ జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు మురళి

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు డిసెంబర్19**



ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం తీసుకున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమే దీని పట్ల గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలలో వర్గీకరణ చేయాల్సిందేనని ఇది న్యాయమైన పోరాటమేనని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిందని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి అన్నారు. దీనివలన ఎస్సీలలో ఉన్న మిగతా 58 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ కోరుకున్న సమ సమాజం ఏర్పడుతుందని రాజ్యాంగం ప్రకారం ఎవరు ఎంతో వారికి అంత వాటర్ రావాల్సిందేనని అలా చేసినప్పుడే రాజ్యాంగం ద్వారా అందిన ఫలాలు అందరికీ అందుతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ షమీం అక్తర్ అధ్యక్షతన ఏక సభ్య కమిషన్ ని కలిసి పసునూరి మురళి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. జస్టిస్ తో మాట్లాడుతూ,గతంలో 1994 బి95 సంవత్సరాలలో ఉషా మెహ్రా కమిషన్ అలాగే తర్వాత వచ్చిన రామరాజు కమిషన్లు కూడా వర్గీకరణ పట్ల వివరాలు సేకరించి వర్గీకరణ చేయడం సమంజసమేనని వివరణ ఇవ్వడం జరిగిందని మరోసారి గుర్తు చేశారు. ఎస్సీలలో మొత్తం 59 ఉపకులాలు ఉంటే దాంట్లో కేవలం ఒక వర్గం వారే ఎస్సీలకు సంబంధించిన అన్ని అవకాశాలను తీసుకుంటున్నారని దీని ద్వారా మిగతా 58 ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని కేవలం వర్గీకరించడం వల్లనే మిగతా అన్ని ఉపకులాలకు న్యాయం జరుగుతుందని దీనికి ఎస్సీ కులాలతో పాటు మిగతా అన్ని కులాలు కూడా తమ సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జోగుల కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కంజర్ల. భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూరి. మురళి ఉపాధ్యక్షులు సదరం రామారావు ప్రధాన కార్యదర్శి నాగరాజు సంయుక్త కార్యదర్శి కన్నాల రవి, కోశాధికారి గాదె నవీన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, మధు, బాబు, కార్యదర్శులు వడ్డేపల్లి .రాజు, బొక్క.రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

శివ్వంపేట :మండలంలోని చిన్నగొట్టిముక్కులలో ఇటీవలే షేక్ రహీం మరణించిన విషయం పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త గురువారం తన స్వంత డబ్బులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎంపీటీసీలు నర్సింగరావు, నువ్వుల దశరథ, మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్ చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి బాధిత కుటుంబానికి తనవంతు సహకారం ఎల్లవేళలా అందజేస్తానన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు శంకర్ గౌడ్,ఇంతియాజ్, శ్రీనివాస్, సలీం,గోమారం బిక్షపతి, శివకుమార్ మణిగౌడ్, పాపయ్య,హాఫిజ్, జహంగీర్, ప్రవీణ్, హుస్సేన్, గూడెం యాదయ్య, పారుక్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశానికి పాల్గొన్న ప్రముఖులు......

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

శివ్వంపేట :మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి, పాంబండ మాజీ సర్పంచ్ తాటికొండ అనిత రాజశేఖర్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం పాంబండలో జరుగగా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఎంపీపీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాజశేఖర్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కైలాస్ రాంచందర్ గుప్త, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు నర్సింహ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, గూడూరు యాదగౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు కొడకంచి రవీందర్ గౌడ్, మాజీ సర్పంచులు గొల్ల చంద్రకళ శ్రీశైలం యాదవ్, పూల అర్జున్, బాబురావు,తలారి శివులు,మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేష్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, పానగారి వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.



# వాలీబాల్ కిట్ అందజేసిన

సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 19**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామంలోని ఎస్సీ కాలనిలో సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు వక్తుల మధ్య పోటీతత్వం పెంచుతాయని క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా దృడంగా తయారవుతారని తెలపారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టే గణపతి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు



# క్రిస్మస్ వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ,మోసెస్ ఆనంద్ కుమార్

**వరంగల్ జిల్లా ప్రతినిధి , తెలుగు వెలుగు ( డిసెంబర్ 19)**

ఈ నెల 21 సాయంత్రం 7 గంటలకు సేయింట్ పాల్స్ స్కూల్ నందు గ్రాండ్ క్రిస్మస్ గాల వేడుకలకు హాజరు కావాలని ఓరుగల్లు పిటాధిపతి మహాపూజ్య డా.ఉడుమల బాల ని ఫాతిమా నగర్ ఆర్ సి ఎం చర్చ్ నందు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందిచిన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ,మోసెస్ ఆనంద్ కుమార్ జిల్లా డాక్టర్ సెల్ చైర్మన్ డా.శ్రావణ్ .



# "సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్" ఆధ్వర్యంలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించిన

జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో అధిక ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఈ రోజు తేది: 19.12.2024 నాడు %ంంంఎ% (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియా ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద గల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసినట్లయితే హై రెజల్యూషన్ గల ఎ.యం.పి.ఆర్. సిసి కెమెరాల ద్వారా ఫైన్ విధించడం జరుగుతుందన్నారు.అన్ని పరిశ్రమలకు సంబంధించిన యాజమాన్యాలు సోసైటీలో మెంబర్ గా చేరాలని సూచించారు. ఈ సొసైటీ ద్వారా పరిశ్రమలు, పరిశ్రమలలో పని చేస్తున్న ఉద్యోగుల, మహిళా, ఉద్యోగుల భద్రత కు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. %ంంంఎ% (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల భద్రత, మహిళల రక్షణ, రవాణా, ట్రాఫిక్ రద్దీ, ఫైర్ సేఫ్టీ, ఇండస్ట్రీస్ సెక్యూరిటి, సైబర్ నేరాలు తదితర సమస్యల నివారణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, %ంంంఎ% జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు పటాన్ చెర్వు సబ్-డివిజన్ ఇన్స్పెక్టర్స్ లాలు నాయక్, నాగరాజు, స్వామి గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ పై అహంకారంతో మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి క్షమాపణ చెప్పాలి.

**రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం. మనువాద మతోన్మాద నెత్తికెక్కిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అహంకారంతో కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రివ ల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు అమిత్ షా వెంటనే పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేసి కేంద్ర హెూం మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలి రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే 145 కోట్ల దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు అమిత్ షా కు నీతి నిజాయితీ ఉంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఆయన ఏర్పాటు చేసిన పార్లమెంటులో అమిత్ షా మంత్రిగా ఉంటూ అంబేద్కర్ పేరును పదే పదే పలకరిస్తే అమిత్ షా కు బాధ ఉంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కేంద్ర హెూంమంత్రి పదవిలో ఎందుకు కొనసాగుతున్నావు కేంద్ర హెూం మంత్రి చెప్పే దేవుడు ఎవరైనా ఉంటే నీ నీ దేవుడికి అటువంటి అతితమైన శక్తులు ఉంటే కేంద్ర హెూం మంత్రి తన మదిలో దేవుని తలుచుకొని అమెరికా అధ్యక్షుడు అవ్వవచ్చు కదా దేవుని తలుచుకొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం కేంద్ర హెూం శాఖ మంత్రి ఎన్నికల్లో పోటీ చేయకుండా కనీసం వార్డ్ మెంబర్ కూడా కాలేవు ఈ దేశంలో నిజమైన దేవుడు అంబేద్కర్ గారే కేంద్ర హెూం మంత్రి అనుభవిస్తున్న పదవులు అధికార హెూదా అంబేద్కర్ ఏర్పాటు చేసిందే అంతేకానీ హెూంమంత్రి చెప్పే దేవుడు కాదు చివరికి కేంద్ర హెూం మంత్రికి మాట్లాడే హక్కును కల్పించింది కూడా అంబేద్కర్ ప్రపంచంలో నీ దేవుడు నీ మతము తెలియని ప్రజలు కోట్లాది మంది ఉన్నారు కానీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే ప్రపంచంలో తెలియని మనిషి లేడు యావత్ ప్రపంచవ్యాప్తంగా ఆమోదించబడిన విగ్రహం అంబేద్కర్ అమిత్ షా అంబేద్కర్ ని అవమానపరచడం అంటే భారత దేశ ప్రజలందరినీ అవమానించడమే అహంకారంగా మాట్లాడిన అమిత్ షా చర్యలను అన్ని వర్గాల ప్రజలు మేధావులు ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు

# ఇందిరమ్మ ఇళ్లకై వికలాంగుల పోరు .

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, మండలంలోని అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించడం జరిగింది .ఇట్టి సర్వేలో వికలాంగులకు న్యాయం జరగాలని స్త్రీ పురుష తారితామ్యం లేకుండా వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలంటూ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ మండల పరిషత్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ శైలజ కు విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని వికలాంగులకు సమూచిత స్థానం కల్పించి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలలో భాగస్వామిలని చేసి వికలాంగులందరూ సామాజికంగా ఆర్థికంగా బలోపేతం కావడానికి కావలసినటువంటి ఆర్థిక వనరులు కల్పించాలని ,ఉపాధి, ఉద్యోగ, అవకాశాలలో మొదటి ప్రాధాన్యం కల్పించి ఆదుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులి రమేష్ టీడీపీ జిల్లా కార్యదర్శి , బట్టు సాంబయ్య ,జాటోత్ రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా సంక్షేమం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ధ్యేయం

**-అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధి పై గలమెత్తిన ఏకైక నాయకుడు**

**వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**

**వరంగల్ జిల్లా ప్రతినిధి, తెలుగువెలుగు ,డిసెంబర్19:-**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే గా కేఆర్ నాగరాజు గెలుపొంది అనుక్షణం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,జిల్లా నాయకులు శ్రీపాద సతీష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో రెండుసార్లు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గ ప్రజల అకాంక్షలకు అనుగుణంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో గలమెత్తి చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు. మొదటి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐనవోలు మండలంలోని పెరుమాండ్ల గూడెం గ్రామానికి చెందిన రైతులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన అంశాన్ని లేవనెత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారని,అదేవిదంగా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందేవిధంగా ప్రభుత్వం చొరవ చూపాలని అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారని తెలిపారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వర్ధన్నపేట మున్సిపాలిటీలో విలీనం చేసిన తాండాలను,మున్సిపాలిటీ నుండి తొలగించి గ్రామ పంచాయతీలుగా మార్చాలని కోరడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఇప్పటి వరకు వర్ధన్నపేటలో ఏ ఎమ్మెల్యే కూడా వర్ధన్నపేట నియోజకవర్గం పట్ల పూర్తి అవగాహనతో అసెంబ్లీలో మాట్లాడలేదని,నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కో సమస్యను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే నాగరాజు పని చేస్తున్నారని తెలిపారు.గత బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు ఎమ్మెల్యే అనే పదివిని అనుభవిస్తూ కేవలం కాంట్రాక్టు పనులు,వాటి బిల్లుల మంజూరు కోసం మాత్రమే ఎమ్మెల్యే పని చేశారని,నియోజకవర్గ ప్రజల అవసరాలను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు.ఎమ్మెల్యే నాగరాజుకు,ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి బిఆర్ఎస్,బీజేపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు గుప్పించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి సతీష్,తూల్ల రవి, సూరారాపు నిరంజన్,కొండేటి మధుకర్,దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# మోసపోతున్నారా మోసం చేస్తున్నారా..

**ధాన్యం కొనుగోలులో అంతా మోసం..**

**అందరు కుమ్మక్కై.. రైతులను దగా చేస్తున్నారా**

**తెలుగు వెలుగు పెబ్బేరు**

ధాన్యం కొనుగోలు చేస్తున్నామని పేరుతో అందరు కుమ్మక్కై రైతులను దగా చేస్తున్న విషయం బహిరంగ రహస్యమే.ధాన్యం తూకం వేయడానికి డబ్బులు వసూలు చేస్తున్న హమాలీలు సమయానికి లారీ అన్లోడ్ కావడం లేదని కారణం చూపి మిల్లర్లు వసూలు చేస్తున్న డబ్బులు, తాలు గింజలు పొట్టి గింజలు అని పేరుతో డబ్బులు వసూలు చేయడం, అధికారులకు తెలియకుండానే జరుగుతుందంటే నమ్మశక్యం కావడం లేదు. రైతుల నుంచి వసూలు చేస్తున్న ప్రతి పైసాకు కూడా అధికారులకు భాగ్యసమ్యం ఉన్నందునే వారంతా నోరు మెదపకుండా ఉన్నారనే ఆరోపణలు జోరుగా ఉన్నాయి ధాన్యం పండించిన ఏ రైతును అడిగినా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అవినీతిని పూస గుచ్చినట్లు చెబుతున్నారు. కానీ అధికారులు మాత్రం రైతుల కష్టాలను అడిగి తెలుసుకోవడానికి సిద్ధంగా లేనట్టు తెలుస్తుంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు పై పూర్తిస్థాయిలో దృష్టి సారించి కొనుగోలు వేగవంతం చేయవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రం మున్సిపాలిటీ పరిధి గ్రామాలను కొనుగోలు కేంద్రాల దగ్గర తరుగు పేరుతో రైతులను పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడి రైతులను మోసం చేస్తున్న కొనుగోళ్ల దారులు ఒక లారీ లోడ్ చేస్తే 700 బస్తాలలో ఉంటాయి అందులో 8 9 క్వింటాలు తేడా వస్తుందంటే ఈ తేడా వచ్చిన క్వింటాలు లాభం ఎవరికి నష్టం మాత్రం రైతుకెనా ఆ రంగులం శ్రమించి పండించే రైతులకు తిప్పలు తప్పడం లేదు. కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లను కొనుగోలు చేస్తున్న రైతులకు పరుగులు తీస్తూ నిర్వాహకుల రైతుల నోట్లు మట్టి కొడుతున్నారు వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెనిమిల గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మెప్మా సిబ్బంది అయినా ఒక బుక్ కీపర్ చేతివాడ చూపిస్తున్నారని రైతులు, తోటి బుక్ కీపర్ ఆరోపిస్తున్నారు చెనిమిళ్ళ గ్రామానికి చెందిన బుక్ కీపర్ నరేష్ రైతుల వద్ద ధాన్యం సేకరించి ఆరుసార్లుగా 14 లారీల వడ్లను మిల్లులకు చేరవేగా వద్ద కేంద్రంలో చేసిన తూకం కంటే దాదాపుగా 13 క్వింటాళ్ల ధాన్యం తరుగు పోయిందని చెప్పారు. రెండు రోజులుగా నరేష్ సహాయంతో కాకుండా తోటి బుక్ కీపర్ నాగమణి,తోటి సిబ్బంది రెండు





లారీల వద్ద లోడ్ మిల్లర్లకు పంపగా ఏం మాత్రం తరుగు రాలేదని తెలిపారు. దీంతో నరేష్ పై రైతులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు గురువారం కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేశారు బుక్ కీపర్ నరేష్ తో వాగ్దానానికి దిగారు అతడు అక్కడి నుండి మెల్లగా జారుకున్నాడు. ఇక రైతుల మరో వాదన ఏంటంటే వడ్లను తూకాలు వేసేటప్పుడు 41 కిలోల 200 గ్రాముల వడ్లను తూకం వేసిన ఏ రైతు ధాన్యం తూకం చేసిన తర్వాత ఎంత తూకం వచ్చింది, ఎన్ని సంచులు వచ్చావ్ అనేది కూడా సమాచారం ఇవ్వడం లేదని, సన్ననరకం వడ్లు మాత్రమే తీసుకుంటున్నారని ఆరోపించారు. కొంతమంది రైతులు నెల రోజులుగా ధాన్యాన్ని అక్కడే నిలువ చేసిన రైతులు రాత్రి అనక కాపలగున్న పడిగాపులు కాస్తున్నారు మ్యాచ్ రావడం లేదని నిర్వాహకులు కొనుగోలు చేస్తలేరని పెద్ద ఎత్తున ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పొలం పల్లిలో ఘనంగా పడి పూజ,ఇరుముడి అన్నదాన కార్యక్రమం

**శ్రీ అభయాంజనేయ స్వామి గర్భాలయం పూర్తి అయినా తర్వాత మొట్ట మొదటి ఇరుముడి కార్యక్రమం నిర్వహించిన**

**బ్రహ్మ శ్రీ మద్దోజు అశోక్ చార్యులు**

**ఖమ్మం బ్యూరో తెలుగు వెలుగు**

సింగరేణి మండలం పొలం పల్లి లో అయ్య ప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండువగా నిర్వహిం చారు. స్వామియే శరణం అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గురువారం గ్రామం లోని శ్రీ అభయాంజనేయ స్వామి గుడి ప్రాంగణం అంతా మారుమోగింది. మణికంఠుడికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు. శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు.అష్టాదశ కలశాలతో అయ్యప్ప స్వామికి పంచా మృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహిం చారు. అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు.భజన బృందం ఆధ్వర్యంలో స్వాములు శరణు ఘోషల మధ్య భజనలు, కీర్తనలు పాడుతూ ప్రత్యేక పడిపూజ చేశారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారు మోగింది.అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో మహా పడిపూజలో పాల్గొని ఎంతో ఉత్సాహంగా పెటేతులై ఆడారు. ఈ, సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ మాట్లాడుతూ%శా% అయ్యప్ప మాల ధరించడం అంటే ఎన్నో జన్మ జన్మల పుణ్యఫలం అని అన్నారు. స్వామివారి ఆజ్ఞ లేనిది ఏది కూడా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఏటా వేసుకునే అయ్యప్ప, మాలలు ధరించి నిష్టగా 41 రోజులు దైవాన్ని కొలుస్తారు. తెలుగు రాష్ట్రాలలో ఎంతో పేరు గాంచిన అయ్యప్ప స్వామి మాలను భక్తులు ఎక్కువగా ఆదరిస్తారు. 41 రోజులు నిష్టగా దీక్ష చేసి, ఇరుముడులు కట్టుకొని శబరి మలైకి వెళ్లి స్వామిని దర్శనం చేసుకొని వస్తారు. ఈ దీక్ష సమయంలో ప్రతి రోజు స్వామిని స్మరిస్థుంటారు.ప్రస్తుతం ఏ గ్రామాన్ని చూసినా స్వామి మాల ధరించిన స్వాములు మనకు కనిపిస్తుంటారు. వారు నుదుటిన దిద్దిన తిలకం, వారి వస్త్రాలు మనలోని భక్తి భావాన్ని పెంపొందిస్తాయి. అయ్యప్ప మాల దీక్షను చేపట్టిన భక్తులు ప్రత్యేకమైన నియమాలను ఆచరిస్తూ, నిత్యం భక్తి భావంతో ఉంటారు. అయితే మాల ధారణ పాటిస్తున్న భక్తులలో మాల ధారణ దీక్ష చేపడుతారు. శబరిమల వెళ్లి స్వామిని దర్శించుకుంటారు. శ్రీ అయ్యప్ప స్వాములు శిరస్సుపై ఉంచుకొని పవిత్రంగా భావించే ఇరుముడి గురించి,వేద పండితులు శ్రీ మద్దోజు అశోక్ చార్యులు పొలం పల్లి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు పవిత్రమైన ఇరుముడి తయారీ ఇరుముడిలో నేతితో నింపిన కొబ్బరికాయ, రెండు కొబ్బరి కాయలు, వక్కలు, తమలపాకులు, నాణాలు, పసుపు, గంధంపొడి, విభూతి, పన్నీరు, బియ్యం, అటుకులు, మరమరాలు, బెల్లం/అరటిపళ్ళు, కలకండ, అగరువత్తులు, కర్పూరం, మిరియాలు (వావర్ దర్గాకోసం), తేనె, ఎండు ద్రాక్ష, తువ్వాలు పెట్టుకుంటారు. ఈ వస్తువులను 'ఇరుముడి'గా కట్టుకునే ఉత్సవాన్ని'కెట్టునిరా' లేదా 'పల్లికెట్టు' అంటారు అని వివరించారు.గురు స్వామి బానోత్ హరిదాసు స్వామి ఓం శ్రీ హరి హర సుతన్, ఆనందచిత్తన్, అయ్యన్, అయ్యప్పస్వామియే శరణమయ్యప్ప అయ్యప్ప భజన స్వామి శరణం - అయ్యప్ప శరణం భగవాన్





శరణం - భగవతి శరణం దేవన్ శరణం - దేవీ శరణం దేవన్ పాదం - దేవీ పాదం స్వామి పాదం - అయ్యప్ప పాదం భగవానే - భగవతియే ఈశ్వరనే - ఈశ్వరియే దేవనే - దేవియే శక్తనే - శక్తియే స్వామియే - అయ్యప్పో పల్లికట్టు - శబరిమలక్కు అంటూ భక్తి ఇరుముడి మంత్రాలను జాపిస్తూ భక్తులను భక్తి సాగరం లో పరవశించే విధంగా మంత్రాలను జాపించారు.ఈ కార్యక్రమంలో బానోత్ హరిదాస్ గురుస్వామి స్వాముల ఇరుముడ్లు కట్టారు అలాగే బ్రహ్మశ్రీ మద్దోజు అశోక్ చార్యులు పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. లాకావత్ మంగీలాల్ గురుస్వామి , ధారావత్ రవీందర్ గురుస్వామి, సర్వన్ గురుస్వామి, భజన బృందం నిర్వహించారు. గ్రామంలో భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చాలామంది దాతలు సహకరించారు.యువ నాయకుడు జర్పుల రాజ్ కుమార్ అయ్యప్ప స్వామి మాల ధారులకు పళ్ళు అందించారు.గ్రామ పెద్దలు ధరావత్ బదియా,మాజీ సర్పంచ్లు దారావత్ భద్రు, గుగులోత్ సక్రు , గోగులోత్ లక్పతి, గుగులోత్ తేజ్యా, జరుపుల ధోని, గుగులోత్ మంగీలాల్, బానోత్ రాజేందర్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారుజరగదన్నారు.ఈ మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యా త్మిక భావన కలిగించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి

**-మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి**

**ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**-ఆసుపత్రిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి తెలుగు వెలుగు,డిసెంబర్19:-**

ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే రోగులకు అన్నివేళల వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ సూచించారు.గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి పరిసర ప్రాంతాలను,ఆసుపత్రిలోని పలు విభాగాల గదులను కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు,వైద్యుల పని తీరు గురించి రోగులను,వారి బంధువుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి,ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్ లతో మాట్లాడారు.ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం అనేక మంది పలు ప్రాంతాల నుండి వస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అదేవిదంగా ఇప్పటికే ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు, కావలసినంత మంది వైద్యులు,సిబ్బంది అందుబాటులో



ఉన్నందున ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు వారికూడా వచ్చే వారి పట్ల బాధ్యతగా వ్యవహారించాలని అన్నారు.ఆసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే నాగరాజు ఎన్ని నిధులు తేవడానికైనా సిద్ధంగా ఉన్నారని అందుకు అనుగుణంగా వైద్యులు ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూల్ల రవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, సూరారపు నిరంజన్,మహిళా నాయకురాలు పాక సుజాత,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి:

## సిపిఐ,దళిత సంఘాల నాయకుల డిమాండ్..

## జగద్గిరిగుట్ట బస్టాప్ లో చిత్రపటం దహనం..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రతిసారి అంబేద్కర్ పేరు ఎందుకు తీసుకుంటున్నారని వారికి అంబేద్కర్ పైన ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహారించుకోవాలని కోరుతూ గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ లోగల అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ,దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ అమిత్ షా చిత్రపటాలను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్,రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం లు మాట్లాడుతూ హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి తగ్గించి మాట్లాడేలా చెయ్యడం అవమానించడమేనని రాజ్యాంగం రాయక ముందు భుస్వాములు,అగ్రవర్ణాల వాళ్ళకే ఓటు హక్కు,చట్ట సభ్యులుగా ఉండేవాళ్ళని కానీ అంబేద్కర్ వల్లే అందరికి ఒక ఓటు,ఒక హక్కు వచ్చిందన్నారు. చెరువులో,బావి లో నీళ్లు తీసుకొనే హక్కు లేకపోతే ఆ హక్కును పోరాటం ద్వారా నీటిని తాగే హక్కును కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని తెలిపారు. చదువుకు,అగ్రవర్ణాలకు దూరంగా బడిలో రానియ్యన్ని పరిస్థితుల నుండి అందరికి విద్యను,చదువు తమ హక్కే అని చెప్పి చైతన్యం తెచ్చారన్నారు. అగ్రవర్ణాల వాళ్ళే చదివి వాళ్ళే ఉద్యోగాలు కలిగివున్నారని చదువుకు దూరంగా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ లకు రిజర్వేషన్లు ఉంటేనే ఉద్యోగాలు వస్తాయని చెప్పి రిజర్వేషన్లు కల్పించారని అలాంటి బాబా సాహెబ్ అంబేద్కర్ తమకు దేవుడని,అమిత్ షా చెప్పే దేవుడు మాకు అన్ని హక్కులను నిరకరించారని అంబేద్కర్ ను పదులు సార్లు కాదు ప్రతిసారి అంబేద్కర్ గురించి మాట్లాడుతామని,అమిత్ షా తను చేసిన వ్యాఖ్యలను బే షరతుగా ఉపసంహారించుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్.జె.ఎఫ్.(మాదిగ జర్నలిస్టు ఫోరం) జాతీయ,రాష్ట్ర నాయకులు డప్పు రామస్వామి,ఎర్ర యాకయ్య లు మాట్లాడుతూ నిండు పార్లమెంటులో అంబేద్కర్ ను తక్కువ చేసి మాట్లాడటం వెనుకాల ఆర్.ఎస్.ఎస్,బీజేపీ ల కుట్ర అని అసలు ఎజండా రాజ్యాంగాన్ని రద్దు చెయ్యడమేనన్నారు. దళితులు బీజేపీ కుట్ర కోణాలను తెలుసుకొని రాజకీయ బుద్ధి చెప్పాలని,అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత హక్కుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చర్లపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రషీద్,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బాబు,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆకుబత్తిని ప్రవీణ్,ఏఐటీయూసీ అధ్యక్షుడు వి.హరినాథ్ రావు,శాఖ కార్యదర్శి సహాదేవ్ రెడ్డి,సీనియర్ నాయకులు వెంకటేష్,దళిత సంఘాల నాయకులు నర్సింహా, సోమన్న,సోమయ్య, సామెల్, బాలాజీ,ఇమామ్, ఆశప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ కార్పొరేటర్ దివంగత నేత దండమూడి శోభనాద్రి జయంతి వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కె పి హెచ్ బి కాలనీ మొట్టమొదటి జి హెచ్ ఎం సి కార్పొరేటర్, తెలుగుదేశం పార్టీ నాయకులు దివంగత నేత దండమూడి శోభనాద్రి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జె ఎన్ టి యు వద్దగల ఎన్ టి ఆర్ సర్కిల్ వద్ద అట్లూరి దీపక్ ఆధ్వర్యంలో ఆయన అభిమానులు , శ్రేయోభిలాషులు ఘనంగా నివాళి అర్పించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చందర్ రావు, వేములపల్లి రాజా, సాయిబాబు చౌదరి , ఆర్ కె చౌదరి, గోపికృష్ణ కాకర్ల, కొల్లూరి శ్రీను, పవన్ మార్ని, మదన్ మోహన్, గౌతం రెడ్డి, వడ్లమూడి హరిబాబు తదితరిలు పాల్గొన్నారు.



# పాస్టర్లకు క్రిస్మస్ కానుక లు అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలో ఉన్న పాస్టర్లందరికి నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లోక రక్షకుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి చేసుకోవడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, మోజెస్, పాస్టర్స్ ఇస్రాయిల్, ఎం.రాజు, ఎం.ఎం.సురేష్, సత్యరాజు, గోపి, శ్యాముల్, నాగభూషణం, సుమన్, జాషువ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ సమస్యను దూరం చేసేందుకు రెండుచోట్ల ఫ్లైఓవర్ నిర్మించాలని స్టేడియం నిర్మాణం ట్రక్ పార్క్ స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం మూసాపేట ఆంజనేయనగర్ సర్కిల్ వద్ద ఒకటి , వసంతనగర్ గోకుల్ చౌరస్తా నుంచి వసంత విహార్ వరకు మరో ఫ్లై ఓవర్ లను నిర్మించాలని, అలాగే క్రీడాకారులకు అనువుగా స్టేడియం నిర్మాణం కోసం హుడా ట్రక్ పార్క్ స్థలాన్ని కేటాయించి క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు అనువైన వసతులు కల్పించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాని అందజేశారు. వినతిపత్రం అందుకున్న ముఖ్యమంత్రి ఇందుకు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో ఫ్రెండ్లీ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ మరియు షాలేం ఇవాంజికల్ చర్చ్ వారి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సామ్ జాషువ, ఎం.ఎం.సురేష్, రవి బాబు, సుమన్, జయరాజు, ప్రభుదాస్, ఆంద్రుస్ కుమార్, జాన్, విల్సన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్ని అంటిన క్రిస్మస్ సంబరాలు...

## ఘనంగా బీసీసీ సెమీ క్రిస్మస్ వేడుకలు..

## భాగ్యనగరిలో క్రిస్మస్ సందడి...

## అలరించిన ఆ పాత మధురాలు, క్వయర్ సాంగ్స్ , స్పెషల్ స్కిట్లు...

## ప్రేమ విందులో పాల్గొన్న భక్తులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

గ్రేటర్ హైదరాబాద్ లోని ప్రధాన ఆలయాలు , చర్చ్ ల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రాండ్ క్రిస్మస్, మెగా క్రిస్మస్, సెమీ క్రిస్మస్ పేరుతో నిర్వహిస్తున్న వేడుకలు చిన్నా పెద్ద అందరినీ అలరిస్తున్నాయి. హైదరాబాద్ కూకట్ పల్లి లోని భాగ్య నగర్ సెంట్రల్ చర్చ్ లో పది రోజుల పాటు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. బిసిసీ ఫెస్ట్ -2024 పేరుతో జరుగుతున్న ఉత్సవాల్లో ప్రముఖ దైవజనులు రెవరెండ్ జి.డేవిడ్ ప్రశాంత్ పాల్గొని పండుగ సందేశాన్ని అందించారు. బీసీసీ మినిస్ట్రీస్ అధ్యక్షులు , సీనియర్ సంఘ కాపరి డాక్టర్ విప్పర్తి అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. కాగా నిర్మల సామ్ బాబు , జాలీ సామ్ , జిన్నీ సామ్ వేడుకల సమన్వయ పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించారు. అందాల తార అరుదెంచే నాకై అంబర వీధిలో శ్రీ యేసుండు జన్మించే రేయిలో, ఓ సద్భక్తులారా లోక రక్షకుండు వంటి సుమధుర భక్తిగీతాలు క్రిస్మస్ వేడుకలకు మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించాయి. బీసీసీ క్వయర్ బృందం సభ్యులు జ్యోతి రావు, పాలీన ఎడిత్ , మేరీ కంభం , షాలిని, మౌనిక , నిఖిత తదితరులు ఆలపించిన ఆ పాత మధురాలు భక్తులను అలరించాయి. స్థానిక దైవ జనులు పాస్టర్ నందా , ఇజ్రాయేల్, జాకబ్ రాజు తో పాటు హైదరాబాద్ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ సాల్మన్ రాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. సంఘ పెద్దలు సతీష్ మంద్రు, కంభం శ్యామ్, రత్నమయ్య, జి.సతీష్ తదితరులతో పాటు బీసీసీ మహిళా సమాజం సభ్యులు లక్ష్మి బెనర్జీ , వసుంధర, రత్నకుమారి , రోజారాణి , మంజుల , బిందు, అమ్మాజమ్మ, విజయ ,తబిత తదితరులు పాల్గొన్నారు. చివరిగా ప్రముఖులకు ఆత్మీయ సత్కారంతో పాటు ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# ఎల్వెర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎస్ జె డబ్ల్యూ హెచ్ఆర్ సి) ఆధ్వర్యంలో స్వెటర్ల పంపిణీ

**తెలుగు వెలుగు డిసెంబర్ 18 శంకర్‌పల్లి**

శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 38 మంది విద్యార్థిని, విద్యార్థులకు చలి నుండి రక్షణ కోసం, చలితీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గురువారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి ఎస్ జెడబ్ల్యూ హెచ్ఆర్ సి మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్ రాజశ్రీ దంపతులు స్వెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శాంతి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కోరుతూ వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవలో భాగస్వాములు కావడం హర్షణీయమన్నారు. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో అధిగమించి, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. మానవ హక్కుల పరిరక్షణ తమ ధ్యేయం అన్నారు. తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో తాము కూడా భాగస్థులమై ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మ, మహేందర్, విజయలక్ష్మి, హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ఉన్నారు.




# పరిహార అడవుల పెంపకంపై అధికారులు దృష్టి సారించాలి...

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## పరిహార అటవీ పెంపకంపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష

**ఖమ్మం: డిసెంబర్- 19: తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి:**

పరిహార అటవీ పెంపకంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అటవీ, రెవెన్యూ అధికారులతో పరిహార అటవీ పెంపకం, అడవుల సంరక్షణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీయేతర అవసరాల కోసం మళ్లించిన అటవీ భూమికి పరిహారంగా అడవుల పెంపకం చేయాలన్నారు. జిల్లాలో సుమారు 1500 హెక్టార్ల అటవీ భూమి డైవర్షన్ కు గురయ్యిందని ఆయన తెలిపారు. అటవీ భూమిని అసైన్డ్ పట్టాల పంపిణీ చేసిన వివరాలు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సరిచూసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు అటవీ భూములు పోనూ, గుట్టలుగా అందుబాటులో ఉన్న భూమిని గుర్తించాలన్నారు. అటవీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అడవుల సంరక్షణ కు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పోడు భూములలో పంట కోతల తర్వాత వరి కొయ్యలు, పంట అవశేషాలు తగులబెట్టడం వల్ల అడవులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు కలెక్టర్ అన్నారు. మండల స్థాయిలో ఎంపిడివో, తహసీల్దార్, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు, అటవీ అధికారులు సమావేశమై పంట కోతల తర్వాత తగులబెట్టకుండా వుండేలా పోడు రైతులకు అవగాహన కల్పించే కార్యాచరణ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో క్షేత్ర సందర్శన చేసి, పోడు రైతులకు పంట అవశేషాలు, వరి కొయ్యలు తగులబెట్టడం తో నష్టాలపై చైతన్య పరచి, అలా చేస్తే చట్ట ప్రకారం తీసుకొనే చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, ఎఫ్ఆర్వో లు, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చర్లపల్లి జైలు నుండి బయటకొచ్చిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి!

**హైదరాబాద్:డిసెంబర్ 19 తెలుగు వెలుగు...**

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి, చర్లపల్లి జైలు నుంచి ఈరోజు సాయంత్రం విడుదల అయ్యారు. చర్లపల్లి జైలు నుండి విడుదలైన నరేందర్ రెడ్డికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇక నరేందర్‌రెడ్డి కార్యకర్త లకు అభివాదం చేస్తూ విజయ సంకేతం చూపు తూ.. పార్టీ కేడర్‌లో జోష్ నింపారు. వికారాబాద్ జిల్లా లగచర్ల లో అధికారులపై దాడి చేశారన్న అభియోగాల కేసులో అరెస్టయి, జ్యుడీషి యల్ రిమాండ్‌లో ఉన్న నరేందర్‌రెడ్డితో పాటు 24 మంది రైతులకు నాం పల్లి స్పెషల్ కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. బెయిల్ మంజూ రు చేస్తూ నాంపల్లి స్పెషల్ కోర్టు కొన్ని షరతులు విధించింది. పట్నం నరేందర్ రెడ్డికి రూ. 50 వేల పూచీకత్తుపై, మిగతా వారికి రూ. 20 వేల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. పట్నం నరేందర్ రెడ్డికి రెండు షూరిటీలు, మిగితా వారికి ఒక షూరిటీ ఉండాలని తెలిపింది. అంతేకాకుండా 3 నెలల పాటు ప్రతీ బుధ వారం పట్నం నరేందర్ రెడ్డితోపాటు ఇతర నిందితులు విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. నవంబర్ 11వ తేదీన వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో అధికారులపై స్థానికులు దాడి చేశారు. ఫార్మా పరిశ్రమ ఏర్పాటు కోసం అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు.. లగచర్లకు చేరుకున్న సమయంలో కొందరు వ్యక్తులు కర్రలు, రాళ్లతో అధికారులపై దాడికి దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. పలు వురు గ్రామస్తులను అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి ప్రమే యం ఉందనే ఆరోపణలు రావడంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఆయన హైదరాబాద్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.



# తిరుమలలో భక్తులకు మధ్య వ్యత్యాసం మంచిది కాదు : శ్రీనివాస్‌గౌడ్

**అమరావతి,డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

తిరుమలకు వచ్చే భక్తుల మధ్య వ్యత్యాసం చూపిస్తే అది మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం శ్రీనివాస్‌గౌడ్ తిరుమలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో అవలంభిస్తున్న వైఖరిని తప్పుబట్టారు. దర్శనాలు, గదుల కేటాయింపులో తెలంగాణ భక్తులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఏకైక అనుసంధానం తిరుమలేనని పేర్కొన్నారు. గడచిన పది సంవత్సరాల తరువాత ఇరురాష్ట్రాల ప్రజలను టీటీడీ సమానంగా చూడడం లేదని ఆరోపించారు. తిరుమలలో సామాన్యులకు, రాజకీయ నాయకులకు, వీఐపీలకు ఇచ్చే గౌరవంలో చాలా వ్యత్యసం కనబడుతుందని విమర్శించారు. అనుభవం ఉన్న చంద్రబాబు వీటిని గుర్తించి సరిచేయవలిసి అవసరం ఉందని సూచించారు. తెలంగాణలో ఎక్కువగా లబ్దిపొందింది ఆంధ్రవారేనని, కాంట్రాక్టర్లు, బిల్డర్లు వాళ్లే ఉన్నారని, ఆర్థికంగా బలపడ్డవారిలో ఆంధ్రవారే ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు.



# వైకాపా తీరుతో ఫైబర్‌నెట్ దివాళా

## సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి వెల్లడి

**అమరావతి,డిసెంబర్19తెలుగు వెలుగు :**

వైకాపా ప్రభుత్వం తీరుతో ఏపీ ఫైబర్‌నెట్ (ఏపీఎస్‌ఎఫ్ఎల్) ప్రస్తుతం దివాళా అంచున ఉందని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. దర్శకుడు రాంగోపాల్ వర్మకు అప్పటి అధికారులు అక్రమంగా రూ.2.10కోట్లు చెల్లించారని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యంగా 2016లో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారన్నారు. 2019 నాటికి 24వేల కి.మీ మేర కేబుల్ వేసి 10లక్షల కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ఇవాళ ఆ సంఖ్య 5లక్షలకు పడిపోయిందన్నారు. 'ఏపీ ఫైబర్‌నెట్ సంస్థలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గత ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను వేధింపులకు గురిచేసింది. అప్పటి ఎండీ మధుసూదన్ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. వైకాపా నేతల అక్రమాలు బయటపడకుండా కీలక దస్త్రాలు మార్చేశారు. కీలక డాక్యుమెంట్లను వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డికి ఓ మహిళా ఉద్యోగి చేరవేశారు. మెను ఉద్యోగం నుంచి తొలగించాం. అనవసర ఖర్చులు తగ్గించుకుని నిధులు సమీకరించుకుంటాం. 'వ్యూహం' సినిమాను ÷బైర్‌నెట్‌లో టెలికాస్ట్ చేసి అక్రమంగా దర్శకుడు రాంగోపాల్‌వర్మ (ఆర్జీవీ)కి చెల్లింపులు చేశారు. ఎక్కడా లేనివిధంగా అప్పటి అధికారులు వ్యవహరించారు. ఆ సినిమాకు 18 లక్షల వ్యూస్ వస్తే రూ.2లక్షలు చెల్లించాల్సి ఉండగా రూ.2.10 కోట్లు ఇచ్చారు' అని జీవీ రెడ్డి వివరించారు.



# కొడంగల్‌లో మెడికల్ కాలేజీ..

## వచ్చే ఏడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభం

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 19తెలుగు వెలుగు :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి కొడంగల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభిస్తామని చెప్పారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగానికి సంబంధించి శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ ఏడాది 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించామని మంత్రి దామోదర గుర్తు చేశారు. ఒక్కో కాలేజీలో 50 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అన్ని కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫాకల్టీని నియమించామని స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీతో తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 35కు చేరుకోనుంది. కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 ఎంబీబీఎస్ సీట్లతో పాటు 60 బీఎస్సీ నర్సింగ్, 50 ఫిజియోథెరపీ, 30 పారామెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. మెడికల్ కాలేజీ , నర్సింగ్ కాలేజీ, ఫిజియోథెరపీ కళాశాలలతో పాటు 220 పడకల టీచింగ్ హాస్పటల్ నిర్మాణం కోసం రూ.224.50 కోట్లు మంజూరు చేస్తూ.. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. వైద్య కళాశాల భవనాలను రూ.124.5 కోట్లతో నిర్మిస్తారు. నర్సింగ్ కాలేజీ భవనాలను రూ.46 కోట్లతో, ఫిజియోథెరపీ కళాశాల భవనాలను రూ.27 కోట్లతో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో 220 పడకల ఆసుపత్రిని రూ.27 కోట్లతో టీఎస్ఎం ఎస్ఐడీసీ నిర్మిస్తుంది. విద్యార్థుల కోసం పూర్తిస్థాయిలో హాస్టళ్లను కూడా నిర్మిస్తారు. కొత్త కళాశాలల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఎంఈ, ఇతర విభాగాధిపతులను వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశించింది. ప్రతి ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించిన.. నేపథ్యంలో కొడంగల్‌లో నాలుగు కళాశాలలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రంలోని అన్ని హాస్పిటల్స్‌లో కలిపి 2500 కు పైగా డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఉన్నాయని.. ఈ యంత్రాల మెయింటనన్స్, రిపేర్లకు స్పెషల్ సెల్స్ ఏర్పాటు చేశామని మంత్రి దామెదర రాజనర్సింహ వెల్లడించారు. అవసరాన్ని బట్టి అవసరమైన చోట ఎంఆర్ఐ స్కానింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యంత్రాలు నడిపేందుకు అవసరమైన హెచ్ఆర్‌ను రిక్రూట్ చేస్తామన్నారు. కేన్సర్ స్క్రీనింగ్ కోసం మొబైల్ స్క్రీనింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. రీజనల్ కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ప్రభుత్వ హాస్పిటళ్లకు ప్రజలే యజమానులని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌తో పాటు, జిల్లాల్లోనూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. ఆ ప్రయత్నంలో భాగంగానే హైదరాబాద్‌లో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న కొంతమంది సీనియర్ డాక్టర్లను జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో 90 శాతం ట్రీట్‌మెంట్ జిల్లాల్లోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# 'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్- అరచేతిలో వైకుంఠమా?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆవిష్కరించిన 'స్వర్ణాంధ్ర విజన్-2047' డాక్యుమెంట్ .. నియో లిబరల్ విధానాలు

మరింత త్వరితగతి అమలుకు రోడ్ మ్యాప్. అడ్డూ అదుపు లేని కార్పోరేట్ దోపిడీకి రెడ్ కార్పెట్. వికసిత భారత్ నిర్మాణం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన 'విజన్-2047'లో భాగంగా రాష్ట్రంలోనూ తీసుకొచ్చామని చంద్రబాబు, కూటమి నేతలు ప్రకటించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రతిపాదించిన విజన్‌లో అణువణువూ మతతత్వ-కార్పొరేట్ విధానాల కలబోత కాగా.. అందులో భాగమే తమ 'కల' అంటున్నారు చంద్రబాబు. ప్రజలందరికీ సంపద, ఆరోగ్యం, సంతోషం అందించడమే లక్ష్యమని చెబుతున్నారు. పేదరికం లేని సమాజం, ఉపాధి- ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, ఇత్యాది పది సూత్రాలు తమ విజన్‌కు ప్రాతిపదికగా పేర్కొన్నారు. 2047 నాటికి అందరికీ అక్షరాస్యత, 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 42 వేల డాలర్ల తలసరి ఆదాయం, 60 శాతానికి పట్టణ జనాభా, రెండు శాతానికి నిరుద్యోగిత రేటు తగ్గింపు, 85 సంవత్సరాల సగటు ఆయు ప్రమాణం, 450 బిలియన్ డాలర్ల ఎగుమతులు లక్ష్యాలుగా ప్రకటించారు. ఈ 'కలలు' ఆకర్షణీయంగానే కనిపిస్తున్నప్పటికీ వాటి సాధనకు ఎంచుకున్న విధానాలే సదరు కలలను కల్లలు చేస్తాయి.రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పి-4 విధానాన్ని తారకమంత్రంగా జపిస్తోంది. ఇప్పటి వరకు మూడు 'పి' లు? పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) వాడుకలో ఉంది. కొత్తగా పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపిపి)? నాలుగు 'పి' ల ఫార్మూలా తెర మీదికి తెచ్చారు. అందులో భాగంగానే విజన్ డాక్యుమెంట్ విడుదల వేదికపై నుంచి ఎక్కడ పరిశ్రమ వస్తే అక్కడి రైతులు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చినట్లున్నారు. దానర్థం కార్పొరేట్లు పరిశ్రమలు, ప్రాజెక్టులు పెడతారు. అందుకు కావాల్సిన భూములను రైతులు త్యజించాలన్నమాట. రైతుల భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేసే కుట్ర




పి-4 సిద్ధాంతం వెనుక దాగుంది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోనిటైజేషన్ పైప్‌లైన్ అంది. అడవులను, నదులను, సముద్రాలను, చివరికి జాతీయ రహదారుల, రైల్వే ట్రాక్‌ల వెంబడి భూములను సైతం కార్పొరేట్లకు అప్పగిస్తోంది. చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ అందుకు భిన్నమైంది కాదు. ఆర్థిక హబ్‌లు, హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్, రెండు మెగా పోర్టులు, రీసైక్లింగ్ క్లస్టర్, నౌకా నిర్మాణం, టూరిజం ప్రాజెక్టులు, ఎ.ఐ, డ్రోన్లు.. ఇవన్నీ ప్రైవేట్ కార్పొరేట్ల ప్రాపకం కోసమే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాస్తా స్పీడ్ ఆఫ్ బిజినెస్‌గా మారిందీ అందుకే. ఇప్పటికే జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అదానీ ప్రదేశ్‌గా మార్చింది. పోర్టులు, విద్యుత్, సకలం అదానీకి సమర్పించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్న కూటమి తాను కూడా అదే బాటలో పయనిస్తోందనడానికి సెకితో సౌర విద్యుత్ ఒప్పందం కొనసాగింపు మంచి ఉదాహరణ.

# సినిమా-రాజకీయం.. ఏం జరుగుతోంది?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలుగు ప్రజలు సినిమాని విపరీతంగా ప్రేమిస్తారు. హీరోలను ఆరాధిస్తారు. ఒకప్పుడు దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు మద్రాస్ కేంద్రంగా ఉండేది. కేవలం సినీ తారలను చూసేందుకే తెలుగు టూరిస్టులు మద్రాసు వెళ్లేవారు. ఎన్‌టి రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్ బాబు వంటి అగ్రనటులు ..వాణిశ్రీ, జయసుధ, జయప్రద,శ్రీదేవి, అంతకు ముందు తరంలో సావిత్రి, జమున, క్రుష్ణ కుమారి వంటి తారలను చూడకుండా వచ్చేవారు కాదు. ప్రతి రోజు ఉదయం నిర్ణీత సమయంలో తారలు తమ బాల్కనీ నుండి అభిమానులకు దర్శనం ఇస్తుండేవారు. కాసేపు వారితో ముచ్చటించేవారు. మొదటి నుంచీ సినీ ప్రేక్షకులకు నటీనటుల పట్ల ఆరాధ్య భావన ఉంది. అభిమాన సంఘాల హడావుడి సంగతి సరేసరి. అయితే అప్పట్లో నిర్మాత దర్శకులు సామాజిక స్పృహ, సామాజి బాధ్యతతో సమకాలీన అంశాలు ఇతివృత్తంగా సినిమాలు తీసేవారు. అలాగు ఇంటిల్లిపాది చూడదగిన కుటుంబ కథా చిత్రాలు, కామెడీ మూవీస్ ఎక్కువగా వచ్చేవి. హీరోలు కూడా అలాంటి కథలకు ప్రాధాన్యం ఇచ్చేవారు. అయితే ఇప్పుడు అది లోపించింది. నటులుగా తమకు సమాజంపై బాధ్యత ఉంటుందని భావించే సినీతరం తగ్గిపోయింది. తప్పు పనులు చేయకూడదు, చేస్తే వాటి ప్రభావం తమ వ్యక్తిత్వంపై, సినీప్రస్థానంపై పడుతుందనే ఆలోచన, భయం ఇప్పటి సినిమావాళ్లలో తక్కువగా ఉంది.సినిమాల్లో వ్యాపారధోరణి పెరిగి ప్రేక్షకులు, అభిమానులను సినిమా విజయానికి, రాబడికి వాడుకోవటం జరుగుతోంది. నేటి సినిమావాళ్లు ప్రజలకు ఇచ్చేదేమీ లేకున్నా, జనం సొమ్ముతో బ్జడెట్‌ను ఎలా రాబట్టుకోవాలో అనే ఆలోచనే వారికి ప్రధానమైంది. ఇలా క్రమంగా పాత విలువలకు దూరమవుతూ సినీజీవులు రకరకాల సమస్యలను సృష్టిస్తున్న ఉదంతాలు ఈ మధ్య వరుస కడుతున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత ఉత్పన్నమైన కొన్ని సంఘటనలు రాజకీయ దుమారాన్నికూడా రేపాయి. సాధారణంగా రాజకీయ పార్టీలు సినిమావాళ్లతో మంచి సంబంధాలనే నెరుపుతుంటాయి. ఎన్నికల ప్రచారానికి వాడుకోవచ్చని మర్యాద ఇస్తుంటారు. అయితే ఈ మధ్య లోబ్జడెట్ సినిమాలు పెరిగి పెద్దనటుల సినిమాలు తగ్గిపోతున్నాయి. పాన్ ఇండియా సినిమాలపై పెట్టిన డబ్బు కోసం యువతను ఆకర్షించే పనిలోపడి పరిశ్రమ కుటుంబ ప్రేక్షకులకు దూరమవుతోంది. దీనివల్ల సినిమావాళ్లపై రాజకీయ పార్టీలకు గురి కూడా తగ్గిపోతోంది. వారిని ప్రత్యేకంగా చూడాలనే అవసరం కూడా ఇప్పుడు కానరావడం లేదు. దీనికి కారణం సినిమావాళ్ల తీరే ప్రధానమని చెప్పవచ్చు. తమ హీరోలను ఏమైనా అంటే ఊరుకొనేది లేదు అనే వీరాభిమాన ప్రేక్షకులు కూడా కరువవుతున్నారు. ఈ మధ్య హీరో నాగార్జున ఫంక్షన్ హాల్‌ను హైడ్రా యంత్రాలు నిట్టనిలువునా కూల్చేసినా అడిగేనాథుడే లేకుండాపోయాడు. తప్పు ఆయనదా కాదా అనే విషయం పక్కనపెడితే ప్రముఖ హీరోగా పేరు, గుర్తింపు ఉన్నా ఆయన్ని తాకడానికి ప్రభుత్వం వెనుకాడలేదు. పైగా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు బయలుదేరిన ఆ ప్రభుత్వ సంస్థ ఏకంగా నాగార్జున షెడ్ల నేలమట్టంతోనే తన పనికి శ్రీకారం చుట్టింది. చెరువు ఒడ్డుపై 2010లో నిర్మించిన ఈ కట్టడం కోర్టు స్టేపై కొనసాగి 14 ఏళ్ల తర్వాత ఆగస్టు 24 న కూల్చివేతకు గురైంది. ఈ చర్యతో సినిమావాళ్లంటే గొప్పేమీ కాదని ప్రభుత్వం చేతల ద్వారా రుజువు చేసింది. మామూలు మనుషులకు, సినిమావాళ్లకు తేడా ఏమి లేదని మొత్తం సినీ పరిశ్రమకే రేవంత్ సర్కారు షాకిచ్చింది. దెబ్బ మీద దెబ్బగా నాగార్జున కుటుంబాన్ని మంత్రి కొండా సురేఖ వార్తల్లోకి లాగారు. నాగార్జున కొడుకు విడాకుల విషయంలో కెటిఆర్ ప్రమేయం ఉందంటూ ఆవిడ సినీరంగానికి, రాజకీయాలకు కొత్త ముడివేశారు.సినీ పరిశ్రమ యావత్తు మంత్రి మాటల పట్ల మూకుమ్మడిగా తీవ్ర అభ్యంతరం తెలపగా చిన్న మాటతో ఆమె కథ ముగించారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని కెటిఆర్ కోర్టుకు వెళ్లారు. కానీ నాగార్జున పరివారం మాత్రం ఇది ఇంతటితో ఆగితే చాలనుకున్నారు. ప్రభుత్వంలో ఉన్న ఒక మహిళా మంత్రితో యుద్ధానికి దిగితే మరింత చిక్కుల పాలవడమే అని వారు అనుకున్నారేమో. ఇలా ఘనమైన

# యువత చేతిలోనే దేశ భవిష్యత్

## కష్టపడితేనే విజయం సొంతం

## విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు

## కుప్పం పర్యటనలో విద్యార్థులతో భువనేశ్వరి

**కుప్పం,డిసెంబర్19 తెలుగు వెలుగు :**

యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని.. కష్టపడితే విజయం సొంతమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. రెండోరోజు కుప్పం పర్యటనలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరమన్నారు. విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చని చెప్పారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే సీఎం చంద్రబాబే తనకు స్ఫూర్తి అన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని.. వారి నమ్మకాన్ని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లని.. ఆ తర్వాత పరిస్థితులు మారాయని చెప్పారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారన్నారు. విద్యార్థులను చూస్తుంటే తనకు కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయని భువనేశ్వరి అన్నారు. 'నేనూ మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి. నేను చదువుకుంటున్న సమయంలో 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారు. ఒక ఛాలెంజ్‌గా తీసుకుని పనిచేశాను. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలి. ఆటపాటలతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే రాదు.. కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. 'వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి' అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడిపడి ఉంటుందన్నారు. 'కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి' అని వెల్లడించారు.'ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి.



చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపా÷-టగ్గ÷న్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు' అని తెలిపారు. 'మా నాన్న నందమూరి తారకరామారావు పాలు అమ్మి వారి తల్లిదండ్రులకు హెల్ప్ చేసేవారు. అలానే చదువుకున్నారు. చంద్రబాబు కూడా కిలోమీటర్లు నడిచి, స్ట్రీట్ లైట్స్ కింద చదివేవారు. నా కొడుకు లోకేష్‌కు చెప్పాను, ఏదీ ఫ్రీగా రాదు అని. మొదట తల్లిదండ్రులు, గురువులు గౌరవించాలి. మిమ్మల్ని మోటివేట్ చేయాలని వచ్చాను. రాజకీయంగా కాదు. లోకేష్‌కు ఏది చెప్పానో అదే మీకు చెప్పాలని వచ్చాను. ఒక తల్లిగా వచ్చాను' విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి పేర్కొన్నారు. నా కుమారుడు లోకేశ్‌కి అదే చెప్పేదాన్ని అని అన్నారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారని.. ప్రజలకు సేవ చేయాలని ఆయన తపిస్తారని భువనేశ్వరి అన్నారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారని చెప్పారు. 'పేదరికం లేని సమాజమే చంద్రబాబు లక్ష్యం. ఆయన్ను సొంత బిడ్డగా భావిస్తూ ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేం తీర్చుకోలేం. రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నాను' అని భువనేశ్వరి అన్నారు. అంతకుముందు శాంతిపురం మండలం శివపురం వద్ద సొంత ఇంటి నిర్మాణాన్ని భువనేశ్వరి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్, పెద్ద ఎత్తున తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

నిన్న ఆటో డ్రైవర్లకు మద్దతుగా ఖాకీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతలు గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి హాజరయ్యారు. రైతు సమస్యలపై మండలి, శాసన సభలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు రైతులందరికి రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరింది. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు ఆకుపచ్చ కండువాలతో సమావేశాలకు హాజరయ్యారు. కాగా, బీఆర్ఎస్ నేతలు రోజుకో సమస్యతో శాసనసభకు వస్తున్నారు.




# మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్,డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు.పది పరీక్షల టైం టేబుల్ ఇదే..మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్,మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్), మార్చి 26(బుధవారం) గణితం,మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్), మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్), ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్, ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1,ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2



# కాంగ్రెస్ పార్టీవి ద్వంద్వ ప్రమాణాలు

## అదానీకి, మోదీకి వ్యతిరేకంగా మీరు పోరాడుతున్నారు

## తెలంగాణలో అందుకు పూర్తి భిన్నంగా మీ పార్టీ సిఎం చర్యలు

## అదానీ మీకు శత్రువు, రేవంత్‌కు మిత్రుడా?

## అదానీ గ్రూప్‌కు మీ ముఖ్యమంత్రి రెడ్ కార్పెట్ పరిచారు

## తెలంగాణ ప్రజల తరపున రాహుల్‌కు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్,డిసెంబర్ 19తెలుగు వెలుగు :**



కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని దీనిపై తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. లేఖలో ఏం చెప్పారంటే..." కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న వైరుధ్య, ద్వంద్వ ప్రమాణాలకు సమాధానాలు కోరాలని తెలంగాణ ప్రజల తరపున నేను లేఖ రాస్తున్నారు. గౌతమ్ అదానీకి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా మీరు, మీ పార్టీ నేతలు దేశ వ్యాప్తంగా పోరాడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలంగాణలో మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నట్టు కథనాలు వస్తున్నాయి. గౌతమ్ అదానీ, కేంద్రప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు డిసెంబర్ 18న తెలంగాణ పీసీసీ 'చలో రాజ్ భవన్' కార్యక్రమం చేపట్టింది. అదానీకి వ్యతిరేకంగా యుద్ధం అని పార్టీ పిలుపు ఇస్తుంటే తెలంగాణలో మీ ముఖ్యమంత్రి అదానీ గ్రూప్‌కు రెడ్ కార్పెట్ పరిచారు. గౌతమ్ అదానీని రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికడమే కాకుండా అదానీ గ్రూప్‌కు పెట్టుబడులు, ప్రాజెక్టులకు ప్రక్రియను సులభతరం చేశారు. గత జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నంలో, విద్యుత్ బిల్లుల వసూలు ప్రాజెక్టును అదానీకి అప్పగించాలని యోచిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఇది మీ పార్టీ నిబద్ధతను ప్రశ్నిస్తోంది. మీ పార్టీ క్రోనీ క్యాపిటలిజానికి, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతుంటే వంత్ రెడ్డి భారీ విరాళాన్ని ఎందుకు స్వీకరించారు. గౌతమ్ అదానీ నుంచి 100 కోట్లు తీసుకోవడం క్విడ్ ప్రోకో కాదా? ఈ అపవిత్ర ఒప్పందాన్ని %దీ=హా% బహిర్గతం చేసిన తర్వాతే ఆ విరాళాన్ని రేవంత్ తిరిగి ఇచ్చేశారు. సీక్రెట్‌గా తీసుకోవడం దొరికినప్పుడే వాటిని ఇచ్చేయడం, అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచన ఇదేనా? ఇది అంతటితో ఆగలేదు. క్యాబినెట్ మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లో భూముల ఒప్పందాలను ఖరారు చేసేందుకు అదానీ గ్రూప్ ప్రతినిధులను స్టార్ హొటళ్లలో కలిశారు. ఈ బ్యాక్‌రూమ్ డీలింగ్‌లు మీ పబ్లిక్ స్టంట్‌లకు విరుద్ధంగా ఉంటోంది. ఒకవైపు మీరు అదానీని అవినీతికి చిహ్నంగా చూపించి, ఆయనను మోడీ 'క్రోనీ క్యాపిటలిస్ట్' అని అంటున్నారు. మరోవైపు అదే అదానీని తెలంగాణలోని మీ ముఖ్యమంత్రి, మంత్రులు కౌగిలించుకుంటున్నారు. ఈ ద్వంద్వ ప్రమాణం, నిజంగా అదానీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతోందా లేదా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందాఅనే అనుమానం కలుగుతుంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారా లేక బీజేపీకి, దాని కార్పొరేట్ మిత్రులకు ప్రాక్సీగా వ్యవహరిస్తున్నారా? తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. తెలంగాణ, దేశ ప్రజలు గమనిస్తున్నారు. మీరు వచ్చి మీ వైఖరిని స్పష్టం చేయాల్సిన సమయం ఇదే.అదానీతో 'దోస్తీ'పై మీ ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తారా లేదా ఆయన స్వార్థ ప్రయోజనాల కోసం మౌనంగా ఉంటారా? దీన్ని తెలంగాణ ప్రజలు ఇక సహించరు. అని కేటీఆర్ రాసుకొచ్చారు.

# పెద్దపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని కరిచిన పాము

**జగిత్యాల,డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థి పాము కాటుకు గురయ్యాడు. గురువారం ఉదయం ఎనిమిదో తరగతి చదువుతున్న యశ్వంత్ అనే విద్యార్థిని పాము కాటేసింది. దీంతో స్కూల్ ప్రిన్సిపల్ అతడిని కోరుట్ల దవాఖానకు తరలించారు. బుధవారం ఇదే స్కూల్‌లో ఓంకార్ అఖిల్ అనే విద్యార్థిని పాము కరిచిన విషయం తెలిసిందే. యశ్వంత్ ఉదయం నిద్రలేచేసరికి కాలుకు గాయమై ఉంది. దురదలు రావడంతో విషయాన్ని ప్రిన్సిపల్‌కు చెప్పాడు. దీంతో యశ్వంత్‌ను కోరుట్ల పట్టణంలోని దవాఖానకు తరలించారు. అక్కడ టెస్టులు చేయగా పాము కాటేసినట్లు తేలింది. ప్రస్తుతం అతనికి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఈ గురుకుల పాఠశాలలో పాములు ఆరుగురిని కాటేశాయి. వారిలో ఇద్దరు మృతి చెందారు. వరుస పాము కాటు ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.



# అయ్యప్ప భక్తుల బస్సు ఢీకొని.. కొత్త జంట మృతి

**పాతానమిట్ట,డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

కొత్తగా పెళ్లి అయిన దంపతులు. కేరళలో జరిగిన కారు, బస్సు ప్రమాదంలో మృతిచెందారు. మురింజకల్‌లో ఆ ప్రమాదం జరిగింది. నవంబర్ 30వ తేదీన ఆ జంట పెళ్లి చేసుకున్నది. పెళ్లి అయిన 20 రోజుల్లోనే ఆ జంట ప్రాణాలు విడిచింది. వివరాల్లోకి వెళ్తే.. అను, నిఖిల్ .. రాష్ట్ర పునలూరు హైవేపై జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. హనీమూన్ కోసం మలేషియాకు వెళ్లిన ఆ జంట .. తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ జంటకు చెందిన పేరెంట్స్ కూడా ఆ ప్రమాదంలో మృతిచెందారు. బీజూ అనే వ్యక్తి కారు నడుపుతుండగా ప్రమాదం జరిగింది. ఏపీ నుంచి వచ్చిన అయ్యప్ప యాత్రికుల బస్సు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. పూనకావు చర్చి సమీపంలో ఉన్న శ్మశానవాటికలో ఇవాళ ఆ నలుగుర్ని ఖననం చేశారు. ఆ కొత్త జంట నవంబర్ 30న పెళ్లి చేసుకోవడానికి ముందు 8 ఏళ్ల పాటు రిలేషన్‌లో ఉన్నది. మలేషియాలో హనీమూన్ ట్రిప్ పూర్తి చేసుకున్న ఆ జంట.. బంధువుల్ని కలిసేందుకు వెళ్లి ప్రమాదానికి గురయ్యారు. ఇంటికి ఏడు కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగింది.



# అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా

## బ్లూ దుస్తులతో కాంగ్రెస్ నాయకుల నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం ఇండియా కూటమి నేతలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. అంబేద్కర్‌తో లింకు ఉన్న బ్లూ రంగు దుస్తుల్లో ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంట్‌కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు.. బ్లూ రంగు దుస్తులను వేసుకున్నారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను అవమానించినట్లు ఇండియా కూటమి ఎంపీలు ఆరోపించారు. అంబేద్కర్ ఫోటోలతో ఎంపీలు.. అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ ప్రధాన ఎంట్రీ గేటు వరకు ర్యాలీ తీశారు. అంబేద్కర్ పేరును పదేపదే ఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయినట్లు రెండు రోజుల క్రితం రాజ్యసభ ప్రసంగంలో అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ ఇండియా కూటమి నేతలు ఆందోళన చేపట్టారు.



# రైతు సమస్యలపై వాయిదా తీర్మానం

**హైదరాబాద్,డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

అసెంబ్లీ సమావేశాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ మొదటి రోజు నుంచి పోరాడుతున్నది. ఇందులో భాగంగా రైతు సమస్యలపై వాయిదా తీర్మానం ఇచ్చింది. పెట్టుబడి సాయంతోపాటు రూ.2 లక్షల వరకు ప్రతి రైతుకు రుణ మాఫీ చేయడంతోపాటు.. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేసింది.రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు అందరు రైతులకు రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.



# బిజెపికి రాజ్యాంగం పట్ల నమ్మకం లేదు

## అమిత్ షా వ్యాఖ్యలు దారుణం: ఎంపి చామల

**న్యూఢిల్లీ,డిసెంబర్19తెలుగు వెలుగు :**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అమర్యాదగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ ఎదుట కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రాజ్యసభలో అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలను చూస్తుంటే వారికి రాజ్యాంగం పట్ల నమ్మకం, గౌరవం లేదని అర్థమవుతుందని తెలిపారు. మొన్నటి రోజు రాజ్యసభలో అమిత్ షా మాట్లాడిన మాటలను తాను మాట్లాడలేదు ఎవరో ఎడిట్ చేశారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమిత్ షా చేసిన తప్పును కప్పి పుచ్చుకొని దేశ ప్రజలను బీజేపీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ పట్ల ఆమర్యాదగా మాట్లాడి బీజేపీ నాయకుల మనసులో ఏముందో వెలిబుచ్చారని అన్నారు. బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం పట్ల కూడా భక్తి లేదని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ప్రతి దానికీ అంబేద్కర్ పేరు ప్రస్తావించడం కాంగ్రెస్‌కు ఫ్యాషన్‌గా మారిందని.. ఆయన పేరు కాకుండా దేవుడిని స్మరించుకుంటే ఏడు జన్మలు స్వర్గం లభిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ప్రధాని నరేంద్రమోదీ గట్టిగా సమర్థించారు. అంబేద్కర్ చరిత్రను తుడిచిపెట్టేందుకు ఆ పార్టీ పన్నని కుట్ర లేదని విమర్శించారు. బాబాసాహెబ్‌ను అవమానించిన ఆ పార్టీ చరిత్రను, వాస్తవాల చిట్టాను షా రాజ్యసభలో బయటపెట్టారని.. అది చూసి కాంగ్రెస్ నేతలు బిత్తరపోయారని అన్నారు. అందుకే అంబేద్కర్‌ను ఆయన అవమానించారని, కేబినెట్ నుంచి బహిష్కరించాలంటూ కొత్త నాటకాలు మొదలుపెట్టారని మండిపడ్డారు.



# అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు

## అసెంబ్లీ ముందు తెలంగాణ కాంగ్రెస్ నేతల ధర్నా

## తమకు దేవుడికన్నా ఎక్కువేనన్న పిసిసి చీఫ్

**హైదరాబాద్,డిసెంబర్19తెలుగు వెలుగు :**

అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని తెలంగాణ కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంట్ లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచారని.. ఆయన వెంటనే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలోని గాంధీ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు ఆందోళనలో పాల్గొన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఈ ధర్నా చేస్తోంది. అంబేద్కర్ తమకు దేవుడు లెక్క అని, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాజ్యాంగ వ్యతిరేకి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నినాదాలు చేసింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'మేము దేవుళ్లను ఆరాధిస్తాం. డా.బీఆర్ అంబేద్కర్ కూడా మాకు దేవుడు లెక్క. అంబేద్కర్‌పై చేసిన వాఖ్యలు ప్రజల మనుసుని గాయపర్చాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు అగ్రవర్ణాల పోకడను గుర్తు చేసేలా ఉన్నాయి. అమిత్ షాను బర్థరఫ్ చేస్తే ప్రజల మనసుకు కలిగిన గాయానికి కొంత ఊరట కలిగినట్లు ఉంటుంది. వెంటనే ప్రధాని మోడీ స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని పిసిసి చీఫ్ అన్నారు. ఈ ఆందోళనలో మంత్రి పొన్నంతో పాటు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ కుమార్,పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అంబేద్కర్..అంబేద్కర్. . అంబేద్కర్ అని అనడం ఈ మధ్య ఫ్యాషన్ అయిపోయింది.. అంబేద్కర్ పేరు కంటే.. దేవుడి పేరు స్మరించినా స్వర్గానికి వెళ్లేవారు అంటూ రాజ్యసభలో అమిత్ చేసిన వ్యాఖ్యలు గత రెండు రోజులుగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. అంబేద్కర్‌ను నిండు సభలో అమిత్ షా అవమానించారని.. ఆయన వెంటనే రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు ఆందోళనకు దిగాయి. గురువారం కూడా పార్లమెంట్ భవనం ముందు కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమిలోని ఇతర పార్టీల ఎంపీల పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. అంబేద్కర్ చిత్రపటాలను చేతిలో పట్టుకుని జై భీం.. జై జై భీం నినాదాలతో ఎంపీలు హోరెత్తించారు.





# ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

## డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ

## దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం

**ముంబయి,డిసెంబర్19తెలుగు వెలుగు :**

మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.



# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే : కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్‌ఎంసీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్‌ఎస్ తరఫున సవరణలు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అసరమైతే సభలో డివిజన్‌కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. నవంబర్‌లోగా కులగణన పూర్తి చేస్తామని అధికారపార్టీ చెప్పిందన్నారు. కులగణనపై తేల్చకుండా చట్ట సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రస్తావించకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు.




# విద్యార్థికి గాయాల ఘటనలో ప్రిన్సిపాల్ సస్పెన్షన్

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

రాగిజావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటనలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్‌ను యాదాద్రి, భువనగిరి జిల్లా కలెక్టర్ గురువారం సస్పెన్షన్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు అతడిపై చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నల్లగొండ జిల్లా గట్టుప్పల్ గ్రామానికి చెందిన శివరాత్రి సామెల్ బుధవారం రోజు ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు తొటి విద్యార్థులకు సర్వ్ చేస్తుండగా రాగి జావ జారీపడి కాళ్ల మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో విద్యార్థి మదన్, వంట మనిషి బోయ ఇందిరకు గాయాలయ్యాయి. సర్వేల్ గురుకులంలో 650 మంది చదువుతుండగా కేవలం ఆరుగురు వంట మనుషులు మాత్రమే ఉన్నారు. ఇంతమందికి సర్వ్ చేయడం ఇబ్బందిగా మారడంతో ప్రిన్సిపాల్ ప్రతి రోజూ విద్యార్థులతోనే పనిచేయిస్తున్నారు. విద్యార్థికి గాయాలైన విషయం తెలియడం తో మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో పాఠశాలకు చేరుకున్నారు. మెనూలో లేని రాగి జావను వడ్డించడం చూస్తే గురుకుల పాఠశాలలో రోజూ మెనూ పాటించడం లేదని తెలుస్తున్నది. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని, చదువులు కూడా సరిగ్గా చెప్ప డం లేదని, రోజూ ఎనిమిదో తరగతి విద్యార్థులతో డైనింగ్ హాల్‌లో పనులు చేయిస్తున్నారని పలువురు విద్యార్థులు ఆరోపించారు.



# మరోమారు హైడ్రా దూకుడు

## అల్కాపురి టౌన్‌షిప్‌లో అక్రమ షట్టర్ల కూల్చివేత

**హైదరాబాద్,డిసెంబర్19తెలుగు వెలుగు :**



అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మణికొండ మున్సిపాలిటీలో దూకుడు పెంచింది. హైదరాబాద్ మణికొండలోని అల్కాపురి టౌన్‌షిప్‌లో హైడ్రా చర్యలు చేపట్టింది. మార్నింగ్ రాగా అపార్టుమెంట్‌లో నిబంధనలకు విరుద్ధంగా షట్టర్లు వేసి దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు షట్టర్లను తొలగించారు. దీంతో హైడ్రా, పోలీసులను మార్నింగ్ రాగా అపార్టుమెంట్ వాసులు అడ్డుకున్నారు.గత నెల 27న మణికొండ మున్సిపల్ అధికారులు ఇక్కడి వారికి నోటీసులు ఇచ్చారు. 7 రోజుల్లో షట్టర్లు తొలగించాలని అందులో పేర్కొన్నారు. నోటీసులకు స్పందించక పోవడంతో తాజాగా గురువారం షట్టర్లను తొలగించారు. ఇందుకు హైడ్రా సాయం తీసుకున్నారు. అల్కాపురి కాలనీ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ షెట్టర్స్ ను అధికారులు తొలగించారు . రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో గత వారం హైడ్రా కమిషనర్ రంగనాథన్ అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను గురువారం తొలగించారు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మణికొండ మునిసిపాలిటీకి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లించామని, ఎలా కూల్చివేస్తారంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ బాడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ వ్యాపారుల ఆందోళన చేపట్టారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారంటూ వ్యాపారులు మండిపడ్డారు. అల్కాపురి కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో అధికారులు కమర్షియల్ షెట్టర్స్ తొలగింపుపై హైడ్రా కమిషనర్ రంగనాథన్ స్పందించారు... వ్యాపారస్తులు హైడ్రా కమిషనర్‌పై చేస్తున్న వాఖ్యలను ఖండించారు. పనికి మాలిన మాటలను వాస్తవాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నింటి వెనుక స్థానిక బిల్డర్ ఉన్నారని అన్నారు. మేము వివరంగా పత్రికా ప్రకటనను విడుదల చేస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు.

# నీ పాట తెలంగాణ బలగాన్నీ మళ్లీ చాటింది : కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 19 తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలుగు వెలుగు :ప్రముఖ జానపద కళాకారుడు బలగం మొగులయ్య మృతిపట్ల బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పాటకు చలించని హృదయం లేదన్నారు. పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించారని చెప్పారు. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తుచేశారన్నారు. మొగులయ్య మరణించినా పాట రూపంలో బతికే ఉంటారని చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ‘నీ పాటకు చెమర్చని కళ్ళు లేవు, చలించని హృదయం లేదు. నీ పాట ద్వారా తెలంగాణ ప్రేమైక జీవనాన్ని ఆవిష్కరించావ్. మాయమైపోతున్న కుటుంబ సంబంధాలను మళ్లీ గుర్తు చేసింది. మొగులన్నా.. నీ పాట తెలంగాణ బలగాన్ని మళ్లీ చాటింది. మానవీయకోణాన్ని ఆకాశమంత ఎత్తులో నిలిపింది. మొగులయ్య గారు మరణించినా పాట రూపంలో బతికే ఉంటారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలి’ అని ట్వీట్ చేశారు.





# నటుడు మోహన్ బాబకు షాక్

## ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్,డిసెంబర్19తెలుగు వెలుగు :**

సినీ నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో షాక్ తగిలింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు న్యాయవాదులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. కనీసం మోహన్‌బాబును సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాది కోర్టును కోరగా న్యాయమూర్తి అంగీకరించలేదు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాడివేడి వాదనలు జరిగాయి. హత్యాయత్నం కేసు పెట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని మోహన్ బాబు కలిశారని ప్రతివాది తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చాలా ప్రభావంతమైన వ్యక్తి కావడంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టును ప్రతివాది తరపు లాయర్ కోరారు. అరెస్ట్ భయంతో మోహన్‌బాబు దుబాయి పారిపోయారని కోర్టుకు చెప్పగా.. మోహన్‌బాబు తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది రవి చందర్ తన క్లయింయింట్ దుబాయి పారిపోలేదని తెలిపారు. మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ మోహన్‌బాబు ఇక్కడే ఉన్నారనే విషయాన్ని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలని ఆదేశించారు. దీనిపై మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సోమవారం వరకు తన ÷-లకెయింట్‌ను అరెస్ట్ చేయకుండా ఉపశమనం కల్పించాలని కోరారు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయస్థానం, అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత ముందస్తు బెయిల్‌పై తీర్పు వెల్లడిస్తామని పేర్కొంది. సోమవారంలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.



# భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు

## ఐదుగురు టెర్రరిస్టులు హతం

**శ్రీనగర్, డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**

జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు టెర్రరిస్టులు హతమయ్యారు. కుల్గామ్ జిల్లాలోని బెహిబాగ్ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు సమాచారం అందడంతో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా దళాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ క్రమంలో ముష్కరులు భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. ప్రతిగా జరిపిన కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు చనిపోయారని ఇండియన్ ఆర్మీకి చెందిన చినార్ కార్ప్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. టెర్రరిస్టుల కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడినట్లు తెలిపింది. ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నదని పేర్కొంది. మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందని వెల్లడించింది. కాగా, ఈ నెల ఆరంభంలో శ్రీనగర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ ఉగ్రవాది చనిపోయాడు. అతడు గగన్‌గిర్, గందేర్బల్ ప్రాంతాల్లో సాధారణ పౌరులను హత్యలతోపాటు పలు ఉగ్ర దాడుల్లో పాల్గొన్నాడని అధికారులు వెల్లడించారు.



# చట్టాల పరిరక్షణకే సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19 తెలుగు వెలుగు :**



చట్టాలు ఉన్నది చెట్లను కాపాడటానికే కానీ, వాటిని నరికివేయడానికి కాదని సుప్రీంకోర్టు బుధవారం చెప్పింది. అనధికారిక చెట్ల నరికివేత, ఢిల్లీ చెట్ల పరిరక్షణ చట్టం, ఇతర చట్టాల అమలుకు సంబంధించిన అంశాలపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. పర్యావరణవేత్త ఎంసీ మెహతా 1985లో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) నేపథ్యంలో ఈ విచారణ జరిగింది. చెట్ల సంఖ్యను లెక్కగట్టి, వాటిని పరిరక్షించేందుకు చేపట్టవలసిన చర్యలపై దృష్టి సారిస్తామని ధర్మాసనం తెలిపింది. విచక్షణ లేకుండా చెట్ల నరికివేతకు అనుమతులు ఇవ్వకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తామని చెప్పింది. దీనికోసం ఓ నిబంధనావళిని రూపొందిస్తామని తెలిపింది. తదుపరి విచారణ నేడు కొనసాగుతుంది.

# వైద్య రంగంలో అద్భుతం..

## క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి

## వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన రష్యా

## ఫ్రీగా పంపిణీ చేయాలని నిర్ణయం!

## జనవరిలో రష్యన్ మార్కెట్‌లో అందుబాటులోకి

**గామాలియా,డిసెంబర్ 19తెలుగు వెలుగు :**

క్యాన్సర్ కేసులు ఇప్పుడు ప్రతిచోటా నమోదవుతున్నాయి. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందిస్తేనే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. అయితే ఇప్పుడు రష్యా క్యాన్సర్ కోసం ప్రత్యేక వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. ఎంఆర్‌ఎంఏ ఆధారితంగా రూపొందించిన వ్యాక్సిన్ క్యాన్సర్‌తో పోరాడుతుందని రష్యా చెబుతోంది. విశేషమేమిటంటే ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ఇస్తామని రష్యా ప్రకటించింది. రష్యా అభివృద్ధి చేసిన ఎంఆర్‌ఎంఏ ఆధారిత క్యాన్సర్ వ్యాక్సిన్ 2025 ప్రారంభంలో విడుదల కానుంది. క్యాన్సర్ వ్యాక్సిన్ విడుదలైన వెంటనే రష్యన్ మార్కెట్‌లో అందుబాటులో ఉంటుంది. రష్యాలోని రేడియల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంలో ఒక ముఖ్యమైన ప్రకటనను విడుదల చేసింది. వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో క్యాన్సర్ కణితుల పెరుగుదలను నియంత్రించిందని తెలిపింది. ఈ వ్యాక్సిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులలో కణితులను నియంత్రించడంలో, వాటిని క్యాన్సర్ రహితంగా మార్చడంలో సహాయపడిందని గామాలియా నేషనల్ రీసెర్చ్ సెంటర్‌లోని ఎపిడెమియాలజీ, మైక్రోబయాలజీ డైరెక్టర్ అలెగ్జాండర్ గింట్జ్‌బర్గ్ తెలిపారు. అనేక పరిశోధన సంస్థలు సమష్టి కృషితో క్యాన్సర్ వ్యాక్సిన్‌ను రూపొందించినట్టుగా శాస్త్రవేత్తలు ప్రకటించారు. క్లీనికల్ ట్రయల్స్‌లో కణతి పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు మెటాస్టాసిస్ అంటే వ్యాధికారక ఏజెంట్‌ను నిరోధించిందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ రోగికి క్యాన్సర్‌తో పోరాడే యాంటీబాడీని, రోగనిరోధక శక్తిని అందిస్తుంది. ఇది క్యాన్సర్ కణాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలతో పోరాడే ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడం ద్వారా, ఇది కణితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. గర్భాశయ క్యాన్సర్‌తో సహా అనేక ప్రాణాంతక, ప్రమాదకరమైన కణితి కణాలకు వ్యతిరేకంగా కూడా ఈ టీకా ప్రభావవంతంగా ఉంటుందని రష్యా అంటోంది. వైద్యరంగంలో క్యాన్సర్ వ్యాక్సిన్ అనేది ఒక ప్రధాన మైలురాయి కానుంది. అనేక దేశాలు క్యాన్సర్‌తో పోరాడటానికి టీకాలు, మందులను అభివృద్ధి చేస్తున్నాయి. అయితే అవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. రష్యా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. రష్యా ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉంటుంది.ఈ ఏడాది ప్రారంభంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రకటన చేశారు. క్యాన్సర్‌తో పోరాడే వ్యాక్సిన్‌ను రష్యా అభివృద్ధి చేసిందని చెప్పారు. ఈ వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో మంచి ఫలితాలను చూపిందన్నారు. ఈ వ్యాక్సిన్‌ని అభివృద్ధి చేయడంలో దాదాపు విజయం సాధించామని తెలిపారు. ఇప్పుడు తాజాగా క్యాన్సర్ వ్యాక్సిన్ గురించి రష్యా ప్రకటన చేసింది.






Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690